# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 26, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 15 - ఏప్రిల్ - 2025


## రూ.5-10 లక్షలకు పసిబిడ్డల విక్రయం.. ముఠా అరెస్టు



దిల్లీ: నవజాత శిశువులను అపహరించి.. ధనవంతులకు రూ.5-10 లక్షలకు విక్రయిస్తున్న ఓ ముఠాను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి నాలుగు రోజులున్న ఇద్దరు చిన్నారులను రక్షించినట్లు పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిగతా..2లో

## దయచేసి ఉక్రెయిన్‌కు రండి.. ట్రంప్‌కు జెలెన్ స్కీ విజ్ఞప్తి



న్యూఢిల్లీ : : రష్యా ఉక్రెయిన్ యుద్ధం మరోసారి భీకరంగా కొనసాగుతోంది. రెండు దేశాలు ఒకరిపై ఒకరు అటాక్ చేసుకోవడానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. ఇటీవలే ఉక్రెయిన్‌లోని సుమీ నగరంపై రష్యా బాలిస్టిక్ క్షిపణి తో దాడి చేసింది. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయపడ్డారు. ఈ నేపథ్యంలోనే మిగతా..2లో

## కర్నూలులో డీఆర్‌డీవో లేజర్ ఆయుధ పరీక్ష సక్సెస్.. భారత్ సరికొత్త రికార్డు



కర్నూలు: భారత అమ్ములపొదిలోకి సరికొత్త లేజర్ అస్త్రం చేరనుంది. అధిక శక్తి కలిగిన లేజర్ ఆధారిత ఆయుధాన్ని డీఆర్డీవో తొలిసారి విజయవంతంగా పరీక్షించింది. ఇందుకు ఏపీలోని కర్నూలు జిల్లా వేదికైంది. ఈ సందర్భంగా 30 కిలోవాట్ల లేజర్ ఆధారిత ఆయుధ వ్యవస్థను ఉపయోగించి మిగతా..2లో

# చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం.. మరో 44 వేల ఎకరాల భూ సేకరణకు సన్నద్ధం..



- ప్రస్తుతం రాజధానిలో అందుబాటులో ఉన్న భూమి కేవలం 2,000 ఎకరాలు మాత్రమే
- 44 వేల ఎకరాల సమీకరణ ద్వారా అమరావతి భవిష్యత్ కోసం ప్రణాళికలు సిద్ధం
- అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మించాలన్న ఆలోచన
- అమరావతి రీ-ఎంట్రీ ఈసారి రైతుల పునఃవిశ్వాసంతో, మౌలిక అవసరాలపై స్పష్టతతో కనిపిస్తోంది
- రూ.కోట్లు పలుకుతున్న భూములను భూ సేకరణ ద్వారా సాధ్యం కాదని భావిస్తున్న ప్రభుత్వం భూ సమీకరణకు సిద్ధం అవుతోంది.

ప్రపంచ బ్యాంకు కూడా మరిన్ని భూములు సమీకరించాలని సూచించినట్లు సమాచారం. రాజధానికి రుణాలు సమకూరుస్తున్న ఈ సంస్థ కొన్ని ప్రయోజనకర ఫలితాలను ఆశిస్తోంది. ఈ కారణంగానే రాజధాని విస్తరణకు మరో 44 వేల ఎకరాలను భూసమీకరణ ద్వారా తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికేఎక్కడెక్కడ భూములు సమీకరించాలో కొన్ని ప్రాంతాలను ప్రతిపాదిస్తూ సీఆర్‌డీఏ నివేదిక సిద్ధం చేసింది.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటోంది. అమరావతిని ఒక సమగ్ర, ప్రగతిశీల రాజధానిగా తీర్చిదిద్దే క్రమంలో చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం మరో భారీ అడుగు వేసింది. రాజధానిలో పెరుగుతున్న అవసరాలు, కీలక పౌర సదు పాయాలకు స్థలాభావం కారణంగా మరో 44,676 ఎకరాల భూమి సమీకరణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. దీని కోసం సంబంధిత అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు.

రైతులే ముందుకొస్తున్నారు..

ఈసారి విశేషం ఏమిటంటే - గతానికి భిన్నంగా, రైతులే ముందుగా ప్రభుత్వాన్ని సంప్రదించి తమ భూములను మిగతా..2లో

## ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్‌కు షాక్... ఒకేసారి 248 మంది ఔట్




అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సం చలన నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఫైబర్ నెట్ కార్పొరేషన్లో పని చేస్తున్న 248 మంది అవుట్ సోర్సింగ్ ఉద్యో గులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా వీరంత గత వైసీపీ ప్రభుత్వంలో మిగతా..2లో

## రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు బాబు, పవన్ నివాళులు



- అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్న ఏపీ సీఎం చంద్రబాబు
- సమసమాజ స్థాపన చేయాలనే తపనతో అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్న పవన్
- కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామని హామీ

## బెంగాల్ దారిలో కర్ణాటక.. వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం..



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై పలు రాష్ట్రాల్లో ముస్లింలు ఆందోళన చేస్తున్నారు. బెంగాల్‌లో ఏకంగా ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ముగ్గురు చనిపోయారు. ఆందోళనల్లో పాల్గొన్న 150కి పైగా వ్యక్తుల్ని పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు, తమ రాష్ట్రంలో వక్ఫ్ చట్టాన్ని అమలు చేసేది లేదని సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. ఆందోళనకారులు శాంతి యుతంగా ఉండాలని కోరారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు



- **అప్పటి నోటిఫికేషన్‌లకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు: ఉత్తమ్**
- **ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అన్న మంత్రి**
- **జీవో మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి**
- **భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామన్న దామోదర**

హైదరాబాద్: తెలంగాణలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైనదని చెప్పుకొచ్చారు. ఈరోజు నుంచే ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలవుతాయని స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయని తెలిపారు. ఇదే సమయంలో గత ఏడాది ఫస్ట్ ఆగస్టు కు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు మిగతా..2లో

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం బాబాసాహెబ్ చేసిన పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## దేశానికే ఆదర్శంగా గిగ్ వర్కర్ల చట్టం, మే డే నుంచి అమల్లోకి - సీఎం రేవంత్ రెడ్డి



: గిగ్ వర్కర్లకు భద్రత కల్పించే బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మిగతా..2లో

# ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలి

- మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం
- ప్రజావాణిలో ప్రత్యేక డెస్కులు ఏర్పాటు
- అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబంధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు
- ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలి
- అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేయటం సులభమవుతుంది



హైదరాబాద్: ప్రజల అర్జీలను పరిష్కరించడంలో విజయవంతంగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజాభవన్‌లో కొనసాగుతున్న ప్రజావాణి డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయాలని చెప్పారు.

**వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉం చినట్లు చెప్పారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, తనకు లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.**

## పరారీలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం నిందితుడు మెహుల్ చోక్సీ అరెస్ట్




- రూ. 13,850 కోట్ల పీఎన్‌బీ కుంభకోణంలో చోక్సీ నిందితుడు
- జనవరి 2018లో ఇండియా నుంచి పరార్
- తాజాగా బెల్జియంలో అరెస్ట్.. ధ్రువీకరించిన సీబీఐ

## "నిప్పుతో చెలగాటం".. యూనస్‌కి హసీనా వార్నింగ్..



న్యూఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, తాత్కాలిక దేశాధినేత మహ్మద్ యూనస్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఆయనను విదేశాలతో కలిసి దేశ పతనానికి కుట్ర పన్నిన "స్వార్థపరుడైన రుణగ్రహీత"గా అభివర్ణించారు. విద్యార్థి నిరసనకారుడు మిగతా..2లో

## కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు



హర్యానా: కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారు. అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ సర్కార్ బిజీగా ఉంది. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే.. వాళ్లు అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు 135వ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ హర్యానా రాష్ట్రం, యమునా నగర్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మోదీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని పాలనని ప్రస్తావించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ భూములను నాశనం చేస్తుంది. బీజేపీ చెత్త నుంచి మంచి పనులు చేయాలని చూస్తుంటే కాంగ్రెస్ ఉన్న అడవులను నాశనం చేస్తుంది. ప్రకృతి నష్టం, జంతువులకు ప్రమాదం జరుగుతుంది.

# రూ.5-10 లక్షలకు పసిబిడ్డల విక్రయం.. ముఠా అరెస్టు

మొదటి పేజి తరువాయి

గుజరాత్, రాజస్థాన్, ఢిల్లీలోని పలు ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులే లక్ష్యంగా ఈ ముఠా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఇప్పటివరకు దాదాపు 35 మంది చిన్నారులను విక్రయించింది. ఇటీవల ద్వారకా జిల్లాలోని ఉత్తమ్‌నగర్‌లో కొందరు వ్యక్తులు ఓ శిశువును విక్రయించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకోవడంతో ఈ ముఠా గుట్టు రట్టయ్యింది.

భారత్ అప్పగింత అభ్యర్థన.. బెల్జియంలో మెహుల్ ఛోక్సీ అరెస్టు

అపహరించిన శిశువులను ఢిల్లీ చుట్టుపక్కల ఉన్న మురికివాడల్లో ఉంచి.. పిల్లలు లేని ధనవంతులకు వారిని రూ.5 నుంచి రూ.10 లక్షలకు విక్రయిస్తున్నారు. వారి నుంచి ఇద్దరు నవజాత శిశువులను కాపాడామని.. చిన్నారులు గుక్కపట్టి ఏడుస్తున్నా పట్టించుకోకుండా నిందితులు వారి విక్రయానికి ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. మురికివాడల్లోనే కాకుండా దేశ రాజధానిలోని ధనవంతుల నివాస ప్రాంతాల్లో కూడా ఈ ముఠాకు విస్తృతమైన నెట్‌వర్క్ ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ రాకెట్‌లో కొందరు వైద్యుల సహకారం కూడా ఉండొచ్చని అనుమానిస్తున్నారు. శిశువులను ఎవరెవరికి విక్రయించారనే విషయాన్ని తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# దయచేసి ఉక్రెయిన్‌కు రండి.. ట్రంప్‌కు జెలెన్ స్కీ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపు నకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కీలక విజ్ఞప్తి చేశారు. దయచేసి ఒకసారి ఉక్రెయిన్‌ను సందర్శించాలని సూచించారు. యుద్ధంలో దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించాలని ఆహ్వానించారు. తాజాగా జెలెన్ స్కీ ఓ ఇంటర్వ్యూలో భాగంగా మాట్లాడారు. రష్యా దాడి వల్ల కలిగిన విధ్వంసాన్ని అర్థం చేసుకోవడానికి ఉక్రెయిన్ పర్యటన ఎంతో అవసరమని తెలిపారు. 'ట్రంప్ ఒకసారి ఉక్రెయిన్ ను సందర్శించాలి. యుద్ధం వల్ల మా దేశంలో జరిగిన విధ్వంసాన్ని చూడాలి. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు, ఒప్పందంపై సంతకం చేసేముందు ఒకసారి ఉక్రెయిన్‌లో పర్యటించి అక్కడి వాస్తవ పరిస్థితిని గమనించాలి. ఉక్రెయిన్‌లోని ఆస్పత్రులు, చర్చిలు సందర్శించాలి. సాధారణ పౌరులు, యోధులను కలవాలి' అని తెలిపారు. దీని వల్ల పుతిన్ చేసిన విధ్వంసాన్ని అర్థం చేసుకోవడం వీలవుతుందని చెప్పారు. అంతేగాక అమెరికా ఎవరితో ఒప్పందం కుదుర్చుకుందో కూడా అర్థం అవుతుంది అని వెల్లడించారు. కాగా, 2022 ఫిబ్రవరి 24 నుంచి రష్యా ఉక్రెయిన్ యుద్ధం కానసాగుతున్న విషయం తెలిసిందే.

# కర్నూలులో డీఆర్‌డీవో లేజర్ ఆయుధ పరీక్ష సక్సెస్.. భారత్ సరికొత్త రికార్డు

మొదటి పేజి తరువాయి

డ్రోన్లను కూల్చివేసే పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్ష విజయవంతమైంది. వివరాల ప్రకారం.. శత్రువుల క్షిపణులు, డ్రోన్లు, అస్త్రాలను క్షణాల్లో నేలకూల్చే అద్భుతమైనన లేజర్ వ్యవస్థను డీఆర్‌డీవో తీసుకువచ్చింది. కర్నూలులోని ఓర్వకల్లులో నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్‌లో ఆదివారం ప్రయోగం జరిగింది. ఫిక్స్‌డ్ వింగ్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, మిస్సైళ్లు, డ్రోన్లను ఈ లేజర్ ఆయుధంతో కూల్చివేయడం ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలో లేజర్ కిరణం తాకగానే, లక్ష్యంగా ఉన్న వస్తువు కాలి బూడిదైంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత రక్షణ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. దీంతో, ఇలాంటి వ్యవస్థ కలిగిన అమెరికా, చైనా, రష్యా దేశాల సరసన భారత్ చేరింది. ఇజ్రాయెల్ సైతం ప్రయోగాలు చేస్తోంది. ఇక, దీనికి సంబంధించిన వీడియోలను డీఆర్‌డీవో ట్విట్టర్ ఖాతాలో షేర్ చేసింది. అయితే, ఈ ఆయుధాన్ని హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో ల్యాబ్ సెంటర్ ఫర్ హై ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సైన్సెస్ అభివృద్ధి చేసింది. దేశంలోని ఇతర ల్యాబ్‌లు, విద్యా సంస్థలు, పరిశ్రమలు సైతం ఇందులో పాలుపంచుకున్నాయి. ఈ ఆయుధానికి %వీఖ-2(గూ) ఐఙుఔ% అని పేరు పెట్టారు. తాజా పరీక్షలో ఈ అస్త్రం తన పూర్తిస్థాయి సామర్థ్యాన్ని చాటినట్లు డీఆర్‌డీవో ప్రకటించింది. చాలా దూరంలో ఉన్న ఫిక్స్‌డ్ వింగ్ డ్రోన్లను నేలకూల్చింది. అదే విధంగా డ్రోన్ల దాడిని తిప్పికొట్టింది. 'శత్రువుల' నిఘా సెన్సార్లు, యాంటెన్నాలను ధ్వంసం చేసి, మెరుపువేగంతో సెకన్లలోనే లక్ష్యాలపై విరుచుకుపడే సామర్థ్యాన్ని చాటింది.

# ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్‌కు షాక్... ఒకేసారి 248 మంది ఔట్

మొదటి పేజి తరువాయి

నియమితులైనవారు కావడం గమనార్హం. కాగా గత ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసిన వీరంతా వైసీపీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారనే ప్రచారం సాగింది. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వీరిని తొలగించాలనే డిమాండ్ వినిపిస్తోంది. చివరికి ఒక అవుట్ సోర్సింగ్ సంస్థతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేశారు. దీనితో ఒక్కసారిగా ఫైబర్ నెట్ కార్పొరేషన్లో 248 మంది ఉద్యోగుల్ని తొలగించారు. అయితే వీరి తొలగింపుతో ఫైబర్ నెట్ కార్యకలాపాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. దాన్ని కొత్త ఉద్యోగులతో భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా తొలగించినవారిలో టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న ఉద్యోగులు కూడా ఉన్నారు. చాలామంది వైజాగ్ నెట్వర్క్ ఆపరేషన్ సెంటర్ లో పనిచేస్తున్నారు. వీరిని తొలగించడంతో %చీూజ% దాదాపు మూతపడే పరిస్థితి వచ్చిందనే వాదన వినిపిస్తోంది. అక్కడ ఏమైనా టెక్నికల్ సమస్యలు వస్తే పరిష్కరించేవారు లేకుండాపోయారంటున్నారు. ఇప్పుడు అక్కడ సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే మిగిలారు అంటున్నారు. కొత్తగా టెక్నికల్ సిబ్బందిని నియమించలేదని.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా తొలగించడంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైబర్ నెట్ను బలోపేతం చేయాలని అనుకుంటున్నారు. తాజాగా ఉద్యోగుల తొలగింపుతో ఖాళీలు వచ్చాయి.. దీంతో యువతకు ఆ ఉద్యోగాలు కల్పించవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను విస్తృతంగా అందించవచ్చు అంటున్నారు. 2014ఱ19 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏపీ ఫైబర్ నెట్ను అభివృద్ధి చేశారు. కానీ ఇప్పుడు అప్పుల్లో కూరుకుపోయిందని తెలుస్తోంది.. జగన్ ప్రభుత్వంలో ఫైబర్ నెట్ రూ.2, 171 కోట్ల అప్పుల్లో మునిగిందని తెలుస్తోంది. ఈ ఫైబర్ నెట్ కనెక్షన్లు కూడా 12 లక్షల నుంచి 5 లక్షలకు పడిపోయాయంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫైబర్ నెట్లో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. గత ఐదేళ్లలో రూ.5,400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిగాయని.. ఇందులో దాదాపు రూ.500 కోట్ల వరకు అక్రమాలు జరిగాయని ప్రాథమికంగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఉద్యోగులుగా నియమితులైన వైఎస్సార్సీపీ కార్యకర్తలు కార్యాలయాలకు రాకున్నా వారికి జీతాలు ఇచ్చారంటున్నారు.

# బెంగాల్ దారిలో కర్ణాటక.. వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్ ప్రభుత్వం..

మొదటి పేజి తరువాయి

తమ పార్టీ ఈ చట్టాన్ని వ్యతిరేకించిందని, కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది, ఏదైనా ఉంటే కేంద్రంతో తేల్చుకోవాలని ఆందోళనకారులకు తెగేసి చెప్పారు. ఇదిలా ఉంటే, బెంగాల్ దారిలో కర్ణాటక ప్రభుత్వం కూడా నడుస్తోంది. కాంగ్రెస్ నేత, కర్ణాటక మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వం ఈ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయదని చెప్పారు. "మమతా బెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి, కేరళ ప్రభుత్వం, కర్ణాటక ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం తమకు ఆమోదయోగ్యం కాదని నిర్ణయం తీసుకున్నాయి. ఈ బిల్లు ఆమోదం పొందకూడదు కానీ, ఆమోదం పొందింది. మాకు కోర్టులో న్యాయం జరుగుతుందని ఖచ్చితంగా అనుకుంటున్నాము. కర్ణాటకలో దీనిని అమలు చేయము" అని అన్నారు. ముర్షిదాబాద్‌లో జరిగిన హింసలో ముగ్గురు వ్యక్తులు మరణించడం బాధగా ఉందని జమీర్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం, మియత్ ఉలేమా-ఎ-హింద్ చీఫ్ మహమూద్ మదానీ వక్ఫ్ చట్టాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈ చట్టం సంస్కరణల ముసుగులో భూ ఆక్రమణల్ని సులభతరం చేసిందని ఆయన అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులకు వక్ఫ్ ఆస్తులను సంపాదించడానికి ఈ చట్టం సహకరిస్తుందని ఆరోపించారు.

# పరారీలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణం నిందితుడు మెహుల్ చోక్సీ అరెస్ట్




న్యూఢిల్లీ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో పరారీలో ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేసినట్టు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) తెలిపింది. రూ. 13,850 కోట్ల పీఎన్‌బీ కుంభకోణం బయటపడటంతో చోక్సీ జనవరి 2018లో ఇండియా నుంచి పరారయ్యాడు. సీబీఐతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా ఆయన కోసం తీవ్రంగా గాలిస్తోంది. చోక్సీపై ముంబై కోర్టు మే 23, 2018లో ఒకసారి, జూన్ 15, 2021లో మరోసారి అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తాజా అరెస్ట్ నేపథ్యంలో అనారోగ్య కారణాలు చూపుతూ బెయిలు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. చోక్సీ ప్రస్తుతం భార్య ప్రీతి చోక్సీతో కలిసి బెల్జియంలోని ఆంట్‌వెర్ప్‌లో ఉంటున్నాడు. ప్రీతి చోక్సీ బెల్జియం పౌరురాలు కావడం గమనార్హం. కాగా, మెహుల్ చోక్సీకి బెల్జియంలో తన భార్యతో కలిసి నివసించేందుకు అక్కడి ప్రభుత్వం నవంబర్త్వం న 15, 2023లో 'ఎఫ్ రెసిడెన్సీ కార్డ్' జారీ చేసింది. యూరోపియన్ యూనియన్ జాతీయులు కానివారు బెల్జియంలో తన భాగస్వామితో కలిసి చట్టబద్ధంగా నివసించేందుకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. అయితే, ఈ కార్డు పొందేందుకు చోక్సీ ఫోర్జరీ చేసిన ధ్రువీకరణ పత్రాలు అందించినట్టు అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. కాగా, డిసెంబర్ 2024లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చోక్సీ సహా పరారీలో ఉన్న నేరగాళ్లకు సంబంధించిన అప్పులను చెల్లించేందుకు రూ. 22,280 కోట్ల ఆస్తులను స్వాధీనం చేసుకోవడమో, అమ్మడమో జరిగినట్టు తెలిపారు.

# ప్రజావాణి కార్యక్రమంలో మరింత పారదర్శకమైన విధానాలను అమలు చేయాలి

మొదటి పేజి తరువాయి

మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో వారంలో రెండు రోజులు కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమంపై డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. ప్రజలు ఇప్పటివరకు సమర్పించిన అర్జీలు, వాటిల్లో పరిష్కారమైనవి, పరిష్కారానికి అధికారులు అనుసరిస్తున్న విధానాలను ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. 2023 డిసెంబర్ నుంచి ఇప్పటివరకు 117 సార్లు ప్రజావాణి నిర్వహించగా, అందులో 54,619 అర్జీలను ప్రజలు నమోదు చేసుకున్నారు. వీటిలో 68.4 శాతం (37,384) అర్జీలు పరిష్కారమయ్యాయని అధికారులు ముఖ్యమంత్రి గారికి వివరించారు. అర్జీల వివరాలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, వాటి అమలు పురోగతి పారదర్శకంగా అందరూ తెలుసుకునేందుకు వీలుగా ఉండేలా ఈ పోర్టల్ రూపొందించాలని సూచించారు. వివిధ విభాగాలకు ప్రజావాణిలో ప్రత్యేక డెస్కులు



ఏర్పాటు చేశామని, గల్ఫ్ సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. అర్జీదారులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. అత్యవసరమైన అర్జీలుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని, అంబులెన్స్ సదుపాయం కూడా ప్రజావాణి జరిగే రోజుల్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. ప్రజావాణి డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను తనకు అందించాలని, తనకు లైవ్ యాక్సెస్ ఉండేలా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. తద్వారా తాను ఎక్కడ ఉన్నా ప్రజావాణి అర్జీల పరిష్కారం తీరును, ప్రజల నుంచి ఎలాంటి విజ్ఞప్తులు వస్తున్నాయో తెలుసుకునే వీలుంటుందని, అర్జీల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేయటం సులభమవుతుందని అన్నారు.ప్రజల వ్యక్తిగత భద్రతకు ఇబ్బంది లేకుండా అమల్లో ఉన్న చట్టాల ప్రకారం ఏయే సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి, వేటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలనేది ముందుగా సమీక్షించుకోవాలన్నారు. అధికారుల స్థాయిలో కమిటీ వేసి అందుకు సంబం ధించిన మార్గదర్శకాలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారు, ప్రణాళిక సం ఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య గారితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సర్కార్ కీలక నిర్ణయం.. మరో 44 వేల ఎకరాల భూ సేకరణకు సన్నద్ధం..

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి కోసం ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. తూళ్లూరు, అమరావతి, తాడికొండ, మంగళగిరి మండలాలకు చెందిన పలు గ్రామాల రైతులు స్వయంగా ప్రభుత్వ అధికారులను కలిసి, "అమరావతిని అభివృద్ధి చేయాలంటే మేము తోడ్పడతాం" అని స్పష్టం చేశారు.

అవసరాలు పెరిగినా, స్థలాభావంతో ఇబ్బందులు

ప్రస్తుతం రాజధానిలో అందుబాటులో ఉన్న భూమి కేవలం 2,000 ఎకరాలు మాత్రమే. కానీ ఒక్క గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌కే 4,000 ఎకరాల స్థలం అవసరం. ఇక అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాలు, ఐటి పార్కులు, ప్రభుత్వ కార్యాలయాల కోసం కూడా భారీ స్థలాల అవసరం ఉంది.

ఫేజ్-2 లో భాగమైన 11 గ్రామాలు - పూర్తి వివరాలు

సీఆర్డీఏ ఈ కొత్త దశలో నాలుగు మండలాల్లోని 11 గ్రామాల్లో భూములు సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. తూళ్లూరు మండలం: హరిచంద్రాపురం, వడ్డమాను, పెదపరిమి - 9,919 ఎకరాలు అమరావతి మండలం: వైకుంఠపురం, ఎండ్రాయి, కార్లపూడి, మొత్తడాక, నిడముక్కల - 12,838 ఎకరాలు తాడికొండ మండలం: తాడికొండ, కంతేరు - 16,463 ఎకరాలు మంగళగిరి మండలం: కాజా - 4,492 ఎకరాలు ఈ మొత్తం కలిపి 44,676 ఎకరాల భూమిని సమీకరించేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది.

భూముల వినియోగంపై స్పష్టత

ఈ కొత్త భూముల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, రాజధాని ఔటర్ రింగ్ రోడ్ , ఇన్నర్ రింగ్ రోడ్ , మల్టీ నేషనల్ కంపెనీల స్థల కేటాయింపులు మొదలైన వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దీంతో అమరావతికి మరింత ప్రాధాన్యత పెరిగే అవకాశం ఉంది.

ప్రారంభం - రైతుల సహకారంతోనే

ప్రభుత్వం అభిప్రాయం ప్రకారం, ఎటువంటి బలవంతం లేకుండా, మెజారిటీ రైతులు ముందుకొచ్చిన గ్రామాలతో మొదటగా ఈ భూ సమీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇందుకోసం త్వరలోనే అధికార నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. రైతులకు ప్రోత్సాహక ప్యాకేజీలు, భవిష్యత్ రహదారి, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయాల ప్రణాళిక కూడా రూపొందిస్తున్నట్లు సమాచారం.

ఇప్పటి వరకు ఎంత భూమి?

గతంలో 29 గ్రామాల్లో 34,689 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించిన సీఆర్డీఏ, ఇప్పుడు ఫేజ్-2 భూ సమీకరణతో అమరావతి విస్తరణకు మరో అడుగు ముందుకేస్తోంది.

కీలకం కానున్న అమరావతి



అమరావతి రీ-ఎంట్రీ ఈసారి రైతుల పునఃవిశ్వాసంతో, మౌలిక అవసరాలపై స్పష్టతతో కనిపిస్తోంది. కానీ గతంలో జరిగిన రాజకీయ అపోహలు, భూసేకరణ ప్రక్రియలపై జరిగిన విమర్శలు ఇప్పటికీ మిగిలే ఉత్కంఠగా ఉన్నాయి. ఈసారి రైతుల సహకారంతో, పారదర్శకతతో ముందుకెళితే - అమరావతి మరలా రాష్ట్ర అభివృద్ధికి కీలకం కావచ్చు.

# రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు బాబు, పవన్ నివాళులు

అమరావతి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. దేశ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆయనకు నివాళులర్పిస్తూ ట్వీట్లు చేశారు."ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది" అని భారతరత్న డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ అన్నారని, ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషి చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని, దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని చంద్రబాబు ట్వీట్ చేశారు. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమాభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తామని తెలియజేస్తూ, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానంటూ పవన్ ట్వీట్ చేశారు. ఆర్థికాంశాల కంటే సామాజికపరమైన అంశాలే వెనుకబాటుతనానికి కారణాలుగా ఉంటున్నాయని గ్రహించిన మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. తన జీవితానుభవాలు, ఉన్నత విద్య అందించిన విజ్ఞానం, సమసమాజ స్థాపన చేయాలనే తపనతో రాజ్యాంగ రూపకల్పన యజ్ఞం చేపట్టారన్నారు. గత పాలకుల హయాంలో డాక్టర్ సుధాకర్ అవమానకర పరిస్థితిని ఎదుర్కొని చనిపోయిన విషయాన్ని, కారు డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వైనాన్ని ఎవరూ మరువరని, ఈ ఘటనలు కేవలం ఉదాహరణలు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో ఆయా వర్గాలకు భరోసా కల్పిస్తామని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళతామని పవన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు

మొదటి పేజి తరువాయి

ఈ రిజర్వేషన్లు వర్తించవు అని కార్లిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవో తొలి కాపీని మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రులతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'ఎస్సీ రిజర్వేషన్లపై ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అమలు అవుతాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు లోబడి ఎస్సీ రిజర్వేషన్లు అమలు అవుతాయి. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల పై అందరికీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నాం. ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యే వరకు నోటిఫికేషన్ ఇవ్వవద్దు అని అనాడు చెప్పాము. రేపు సబ్ కమిటీ ఉన్నతాధికారులతో నోటిఫికేషన్ ప్రక్రియపై భేటీ అవుతాయి. త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయి. 59 ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయడానికి వన్ మ్యాన్ జ్యుడిషియల్ కమిషన్ పని చేసింది. 50వేల వినతులను అక్తర్ కమిషన్ పరిశీలన చేసి ఎస్సీ రిజర్వేషన్లు మూడు కేటగిరీలుగా విభజన చేశారు. గ్రూప్‌ఏ-1, గ్రూప్‌బీ-9, గ్రూప్‌సీ-5 శాతంతో అసెంబ్లీలో చట్టం చేశాం. గవర్నర్ ఆమోదం తెలిపారు. మొత్తం ఇండియాలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ. ఇందుకు సంబంధించి జీవీ-33 విడుదల చేశాము. యాక్ట్ 15తో మూడు భాషల్లో విడుదల చేశాం. జీవీ-9ను విడుదల చేశాం. రాబోయే రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు ఎంత పెరిగితే ఆ స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేస్తామని వ్యాఖ్యలు చేశారు.

## అణగారిన వర్గాల సంక్షేమం కోసం బాబాసాహెబ్ చేసిన పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకం: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుతో నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్ స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి పాటుపడాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. 'ఎస్సీ వర్గీకరణ ద్వారా మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలను నెరవేర్చడం, విద్యా, ఉద్యోగ, స్థానిక రాజకీయాల్లో బడుగు బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు చట్టరూపం ఇవ్వడం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ద్వారా పేదబిడ్డలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పం తీసుకోవడం.. రైతుకు, రైతు కూలీలకు ఇందిరమ్మ భరోసాగా ఎకరాకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక భరోసా, పేదవాడి ఆకలి తీర్చడమే కాదు.. ఆరోగ్యం, ఆత్మగౌరవం కాపాడాలని సన్నబియ్యం పథకానికి శ్రీకారం, పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం, రైతు, పేదలకు భూమికి హక్కుపై భరోసా ఇస్తూ భూ భారతికి శ్రీకారం చుట్టడం.. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రజా ప్రభుత్వం వేసిన కొన్ని అడుగులు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి.' అని సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

# దేశానికే ఆదర్శంగా గిగ్ వర్కర్ల చట్టం, మే డే నుంచి అమల్లోకి - సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సీఎంతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్? రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, జయేష్ రంజన్, సంజయ్? కుమార్? తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గిగ్ వర్కర్ల బిల్లు

గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు ముసాయిదాను తయారు చేసింది. అందులో పొందుపరిచిన అంశాలను అధికారులు ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. గిగ్ వర్కర్ల బిల్లు ముసాయిదాకు పలు మార్పులు చేర్పులను సీఎం సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యమివ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని సీఎం సూచించారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

4 లక్షల మంది గిగ్ వర్కర్లు

రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, ట్రాన్స్ పోర్ట్, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. వీటితో పాటు అధికారులు ఈ ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

గిగ్ వర్కర్లకు రూ.5 లక్షల ప్రమాద బీమా

గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్? వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

# "నిప్పుతో చెలగాటం".. యూనస్‌కి హసీనా వార్నింగ్..

మొదటి పేజి తరువాయి

అబూ సయీద్‌ను చంపిన దానిపై కూడా ఆమె సందేహాలను లేవనెత్తారు. 8 నిమిషాల వర్చువల్ ప్రసంగంలో ఆమె యూనస్‌పై ధ్వజమెత్తారు. ఆదివారం ఆమె తన మద్దతుదారుల్ని ఉద్దేశించి మాట్లాడారు. బంగ్లాదేశ్ చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమం అవామీ లీగ్‌తో ముడిపడి ఉందని, యూనస్ వీటిని తుడిపెట్టాలని అనుకుంటున్నాడని ఆమె ఆరోపించారు.స్వాతంత్ర్య ఉద్యమకారుల జ్ఞాపకార్థం అన్ని జిల్లాల్లో తమ ప్రభుత్వం నిర్మించిన ముక్తి జోద్ధా కాంప్లెక్సులను తగలబెడుతున్నారని, మీరు నిప్పుతో చెలగాటం ఆడుకుంటే, అది మిమ్మల్ని కాల్చేస్తుందని ఆమె హెచ్చరించారు. బంగ్లాదేశ్‌ని నాశనం చేయాలనుకుంటున్న విదేశీ కుట్రదారులతో యూనస్ కలిపిపోయాడని ఆమె ఆరోపించారు. దేశాన్ని నాశనం చేయడానికి విదేశీ నిధుల్ని ఉపయోగిస్తున్నాడని, %దీచీూ% (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) మరియు జమాత్-ఇ-ఇస్లామిలు అవామీ లీగ్ కార్యకర్తల్ని టార్గెట్ చేస్తూ, హత్యలకు తెగబడుతున్నారని అన్నారు. తమ పాలన ముగియడం బంగ్లాదేశ్ పరిశ్రమలకు షాక్‌ని ఇచ్చిందని, వేలాది కర్మాగారాలు మూతపడ్డాయని, అవామీ లీగ్‌తో సంబంధం ఉన్న కర్మాగారాలు కాలిపోయాయని, హెూటళ్లు, ఆస్పత్రులు ప్రతీదాన్ని నాశనం చేస్తున్నారని యూనస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. " చట్ట అమలు చేసే సిబ్బందిని బహిరంగంగా హత్య చేస్తే ఈ దేశం ఎలా నడుస్తుంది? యూనస్‌కు ఇది అర్థం కాలేదా? లేదా అతను దేశాన్ని వినాశనానికి నడిపిస్తున్నాడా? ఈ ఫాసిస్ట్ ఉగ్రవాది యూనస్ అధికారం కోసం దాహంతో మన దేశాన్ని నాశనం చేస్తున్నాడు" అని అన్నారు. షేక్ హసీనాను గద్దె దించేందుకు చెలరేగిన అల్లర్లలో విద్యార్థి కార్యకర్త అబూ సయీద్ మరణించిన ఘటనపై ఆమె సందేహాలు వ్యక్తం చేశారు. సయీద్ మరణంపై పోలీసులు, నిరసనకారులు విరుద్ధమైన వాదనలు చేశారని, దీనిపై హసీనా అనుమానం వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలో, ఐక్యరాజ్యసమితి నిజనిర్ధారణ నివేదిక ప్రకారం, సయీద్ పోలీసులు "ఉద్దేశపూర్వకంగా చట్టవిరుద్ధంగా హత్య" చేయబడ్డారని పేర్కొంది. అయితే, పోలీసులుమెట ల్ బుల్లెట్స్ వాడలేదని, రబ్బర్ బుల్లెట్స్ వాడారని హసీనా చెప్పారు. ఈ కేసులో ఒక పోలీస్ ఉన్నతాధికారి నిజం చెప్పేందుకు ప్రయత్నిస్తే, అతడిని యూనస్ ప్రభుత్వం పదవి నుంచి తీసేసిందని ఆమె చెప్పారు. సయీద్ మృతదేహాన్ని వెలికితీసి మళ్లీ పోస్ట్‌మార్టం చేయాలని, మేము అతడిని చంపలేదని హసీనా చెప్పారు. కష్టపడి పనిచేసే బంగ్లాదేశీయుల కలల్ని యూనస్ తుడిచిపెట్టారని ఆమె ఆరోపించారు.

# కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

అటవీ భూముల్లో బుల్డోజర్లు నడుపుతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు నమ్మక ద్రోహం జరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజల ఆందోళనతో అభివృద్ధి కుంటు పడింది. కర్ణాటకలో విద్యుత్ నుంచి పాల వరకు, బస్సు కిరాయి వరకు అన్ని రేట్లు పెరుగుతున్నాయి. కర్ణాటక ప్రభుత్వం రేట్లు, పన్నులు పెంచింది. కాంగ్రెస్ కర్ణాటక ప్రభుత్వాన్ని అవినీతిలో నెంబర్ వన్ చేసింది. సత్యం ఆధారంగా, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూ బీజేపీ ముందుకు వెళ్తోంది. వికసిత్ భారత్ కోసం బీజేపీ పనిచేస్తోందని పునరుద్ఘాటించారు.

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై వివాదం : ప్రకృతి నడుమ ప్రశాంతంగా ఉండే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అలజడి రేగింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై వివాదం రేగింది. విద్యార్థులందరూ ఏకమై ఉద్యమం చేపట్టారు. విద్యార్థి సంఘాలు, విపక్షాలు వీరికి మద్దతు పలకడంతో ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యింది. చివరికి సుప్రీం కోర్టుకు చేరింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర సాధికార కమిటీ హెచ్‌సీయూలో వివాదాస్పద భూముల పరిశీలనకు వచ్చింది. ఈ తరుణంలో కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ స్పందించారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏటిగడ్డ కిష్టాపూర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 14: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏటిగడ్డ కిష్టాపూర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూంరెడ్డి హనుమంత రెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ రాజకీయ నాయకుడు సంఘసంస్కర్త అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో విగ్రహ ప్రతిష్ట భూమి పూజ చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు గొప్ప సంఘసంస్కర్తని ఆయన దళితుల విద్య ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని మహిళల హక్కుల కోసం కూడా ఆయన గట్టిగా పోరాడారని హిందూ సమాజంలోని కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆయన శాంతిని సమానత్వాన్ని బోధిస్తుందని విశ్వసించి సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడిన పటిమ ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గదర్శకంగా నిలుస్తుంది అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం మన అందరి బాధ్యత అని అన్నారు భారతదేశ చరిత్ర పుటల్లో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన పేరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కేవలం ఆయన ఒక న్యాయవాదిగానో రాజ్యాంగ నిర్మాతగానో కాకుండా ఒక గొప్ప సంస్కర్తగా అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా ఆయన నిలిచిపోయారు అన్నారు ఆయన జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమన్నారు ఆయన ఆశయ ఆలోచనల సాధనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎస్సీ వర్గీకరణ కులగణనా బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాలే ఇందుకు ఉదాహరణ అన్నారు. నాయకులు పెద్దమాతరం నాంపల్లి మాట్లాడుతూ దేశంలోని మరుమూల గ్రామంలో జన్మించిన అంబేద్కర్ చిన్ననాటి నుంచే కుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకించిన ఏకైక వ్యక్తి అన్నారు. అంటరాని కులంలో పుట్టడం వల్ల పాఠశాలలో ఆయన మిగతా విద్యార్థులతో పాటు కూర్చొనివ్వకుండా మంచినీరు తాగడానికి కూడా అనుమతి ఇవ్వలేదని ఈ అవమానాలు ఆయనను మరింత దృఢ సంకల్పుడిగా మార్చి రాజ్యాంగ నిర్మాతగా అవతరించాడన్నారు కుల వివక్షను చూసి తీవ్రంగా కలత చెందిన ఆయన అంటరానితనం సాంఘిక దురాచారానికి వ్యతిరేకంగా ఆయన తన జీవితాన్నంత ధారపోశాడని దళితుల హక్కుల కోసం నిరంతరం గళం విప్పారని వారిని సమాజంలో సమానంగా చూడాలని ఈ పోరాటంలో భాగంగా ఆయన అనేక ఉద్యమాలు చేశారని వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక నియోజకవర్గలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారని. దళిత హక్కుల కోసం ఆలిండియా షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్ స్థాపించి ఒక బలమైన వేదికను ఏర్పాటుచేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే నేడు అణగారిన వర్గాలకు కొన్ని హక్కులు లభించాయన్నారు. ఏటిగడ్డ కిష్టాపూర్ కాంగ్రెస్ నాయకులు జయల వేణుగోపాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యాంగ రచన కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్మన్ కావడం యావత్ దశానికే గర్వకారణం అన్నారు ఆయన తన అపారమైన జ్ఞానంతో రాజనీతిజ్ఞతతో ప్రపంచంలోని అత్యుత్తమమైన రాజ్యాంగాలలో ఒకటైన భారత రాజ్యాంగాన్ని నిర్మించడం ఆయనకి సాధ్యమైందన్నారు. భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పిస్తూ కుల మతం జాతి లింగ భేదం లేకుండా అందరూ సమానమేనని స్పష్టం చేసిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. అందుకే ఆయన భారత రాజ్యాంగ పితామహుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాయిని శ్రీనివాస్, దామరంచ దయాకర్ రెడ్డి, లింగం రాజు, నాగలింగం గౌరవ స్వామి, పెద్దమ్మ తల్లి కనకరాజు, కొమ్ము బాలరాజు, ఎర్రోళ్ల గణేష్ నాగని కరుణాకర్ లింగని శేఖర్ పెద్ద మేతరి రమేష్, కొమ్ము యాదయ్య, గుల్ల వెంకటేష్, అరికె స్వామి, అరికెల కనకయ్య ,నిమ్మరాజు, నిమ్మరవి

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల శాఖ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం ఫలితంగానే నేడు దేశంలో గాని వివిధ రాష్ట్రాల్లో గాని అణగారిన వర్గాల వారు రాజ్యాధికారాన్ని చేపట్టడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ యొక్క పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, దయ్యాల వెంకటేశం, ఫోలు నాగయ్య , గంగాధర్ దయాకర్,ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్, మాటూరీ పెద్ద కిట్టు, ఎర్రబోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, కట్ట బిక్షం కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తకు ఘన నివాళులు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, ఫ్రెండ్స్ స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ (ఎఫ్ ఎస్ సి ఏ) మాజీ అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంజిరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంకల కృష్ణయ్య, బత్తిని సహదేవ్, పబ్బు సురేందర్, కాసుల వెంకటేశం, మైసోల్లా లక్ష్మీ నర్సు, కీర్తి రమేష్, అప్పిశెట్టి నరేందర్, చిలుకూరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనీ సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపల్లి రాము గ్యాస్ బ్లాస్టింగ్ ప్రమాదంతో మరణించారు,వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ కారుడు అంబేద్కర్ -ఎస్సై యుగేందర్ గౌడ్



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):సమాజంలో కులవ్యవక్షత అసమానతలు, అంటరానితనం,దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన సామాజిక విప్లవకారుడు అంబేద్కర్ అని ఆయన ఆశయ మార్గంలో కృషి చేద్దామని ఎస్సై యుగంధర్ గౌడ్,డాక్టర్ జ్యోతి,సిపిఎం మండల కార్యదర్శి, సిర్పంగి స్వామి,సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా బస్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం మహనీయుల ఉత్సవాల సభను నిర్వహించారు.ఈ సభకు సాయిని యాదగిరి,దుబ్బ దానయ్య సలబద్రి మహేందర్లు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుహాజరైన వారు మాట్లాడుతూ అంబేద్కర్ జ్యోతిబాపూలే జగ్జీవన్ రామ్ లు అట్టడుగు వర్గాల నుండి అనేక అసమానతలు ఎదుర్కొని ఉన్నత విద్యను అభ్యసించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు హక్కులు అవకాశాల్ని కల్పించిన గొప్ప మహనీయులని వారి ఆశయ మార్గంలో ముందుకు సాగాలని వారిచ్చిన స్ఫూర్తితో రాజ్యాంగం, హక్కులు అవకాశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ముఖ్యంగా యువకులపై ఎక్కువగా ఉందని పిలుపునిచ్చారు.మహనీయులు సమాజం మారాలంటే విద్యనే ఆయుధంగా మలుచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారని నేడు యువతి యువకులు చెడు వ్యసనాలకు దురాలవాట్లకు లోనై విద్యకు దూరమవుతున్నారని అన్నారు.విద్యార్థులనుయువకులను చెడు వ్యసనాలకు లోను కాకుండా విద్యను ప్రత్యేకంగా అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, శీలం స్వామి, దుబ్బరామచందర్,దుబ్బ లింగం,ఎల్లంకి మహేష్,నాన చర్ల రమేష్,సలిగంజి బిక్షపతి,పోలేపాక శంకర్, పోలపాక మత్స్యగిరి,మస్కు నరసింహ,కందుల అంజయ్య,ఎర్ర మహేష్,ఏడవెల్లి అనిల్,సుద్దాల సాయికుమార్,సూరారం మధు,జనగాం బాను,బోడిగే లింగస్వామి, బిక్షపతి గౌడ్,పాలకూర్ల మల్లేశం గౌడ్,కలిమేర నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి టౌన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134.వ జయంతి వేడుకలు



ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్): డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బిజెపి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ రాజ్యాంగ సృష్టి కర్త అయిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్ సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు శనిగారపు శ్రావణ్,సీనియర్ నాయకులు బుర్రెడ్ల కేశవరెడ్డి, డాక్టర్ బ్రహ్మనందం, తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,లీగల్ సెల్ నియోజకవర్గం కన్వీనర్ గోలి శ్రీనివాస్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింగ్,పట్టణ ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి స్రవంతి,కునిరాజుల అరవింద్,గౌస్ షేక్ బాబా, కోదాటి కళావతి, పుల్లూరి రాము,కార్యకర్తలు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుక..



మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134,జయంతి సందర్భంగా సోమవారం రోజున చిత్రం పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన టిఆర్ఎస్వి ములుగు జిల్లా నాయకులు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకంభారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘననివాళులు... ఈ కార్యక్రమంలో బి,సుమత్ రాజు, ప్రమోద్, నవీన్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

## యలం నర్సింహారావు మృతి బాధాకరం వారి అంత్యక్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..




మంగపేట, మండల రిపోర్టర్ – తులసి (శుభోదయం న్యూస్):రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు పైడకుల అశోకన్నా ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచన మేరకు,సోమవారం రోజున మంగపేట మండల మల్లూరు మోట్లగూడెం గ్రామ పంచాయతీకి చెందిన యాలం నరసింహారావు ఇటీవల ప్రకృతి వైపరీత్యంలో వడగండ్ల వాన కురవడం వల్ల పంట నష్టం ఏర్పడుతుంది అనే భయంతో మొన్నటి రోజు రాత్రి పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స



పొందుతూ ఆదివారం రోజున స్వర్గస్తులు అవ్వగా హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే చెల్లించగా సోమవారం రోజున వారి స్వగ్రామం మోట్లగూడెంలో అంతక్రియలు నిర్వహించగా అంత్యక్రియల ఖర్చులకు నరసింహారావు భార్య లక్ష్మికి 15వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి చరవాణిలో ఆమెతో మంత్రి సీతక్క మాట్లాడుతూ .. నరసింహారావు మృతి బాధాకరం రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ పూజారి సమ్మయ్య , జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మండల ప్రచార కార్యదర్శి ఎర్రగాని సురేష్, గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, సీనియర్ నాయకులు బసరు కాని హరికృష్ణ, తదితరులు హాజరయ్యారు..

## వాయిలసింగారంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన... ఆర్యవైశ్య మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు



అనంతగిరి, ఏప్రిల్ 14 శుభోదయం న్యూస్: అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంపటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ అశోక్, గన్నారం శ్రీను, గ్రామస్తులు ముత్తయ్య, సాయిలు, నారాయణ, కనకయ్య, పుల్లయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు

### కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ, నల్లగొండ పార్లమెంటు చైర్మన్ వంగవీటి శ్రీనివాస్ రావు



అనంతగిరి, ఏప్రిల్ 14 శుభోదయం న్యూస్: అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో డా: అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాల సందర్భంగా బీజేపీ నాయకుడు వంగవీటి శ్రీనివాసరావు అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి గ్రామ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14 తేదీన మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మావో గ్రామంలో జన్మించారని, ఆ రోజుల్లో చదువు, రాజకీయం పరంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ, సమస్యలపై పోరాటం చేస్తూ బడుగు బలహీన దళిత వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని వారు తెలిపారు.ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ బిఆర్ అంబేద్కర్ నీ అంతర్జాతీయ నాయకుడిగా తీర్చిదిద్దే లో బాగంగా " పంచతీర్ద్ " పేరుతో సుమారు 1200 కోట్లు కేటాయించరని, వారు జన్మించిన మావో పట్టణంలోని ఇల్లును అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా, వారు రాజకీయ జీవితం చేసిన ఢిల్లీలోని అల్లిపురంలో ఉన్న ఇంటిని, వారు చదువుకున్న స్థలం లండన్లోని వారి ఇంటిని మరియు వారు బౌద్ధ మతం స్వీకరించిన నాగపూర్ పట్టణంలో ప్రదేశంమైన శక్తిస్తల్ ను వారి పార్థీవ దేహాన్ని ఖననం చేసిన ముంబాయిలోని ప్రదేశాలను అంతర్జాజాతీయం పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దారు.వారు బడుగు బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం సైదులు,జగన్నాదం ,బిక్షం , నర్సింహ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచంగర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరావు



అనంతగిరి. ఏప్రిల్ 14 శుభోదయం న్యూస్: ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి ఆయన 134 వ జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తించబడటం గొప్ప విషయం అన్నారు.విద్యుత్ సౌకర్యం లేని రోజుల్లోనే బుడ్డి దీపాల కింద చదువుకున్న అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని కొనియాడారు.ఆయన రాసిన గొప్ప రాజ్యాంగము వల్లనే నేడు దేశంలో చట్టాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు.దేశానికి తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.భవిష్యత్ తరాలకు అంబేద్కర్ జీవిత చరిత్రను అందించేందుకు యువత ఆసక్తి చూపుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్వరావు,ఆకారపు నరేందర్,వీరబోయిన సైదులు, పరుశురాములు,గద్దె వెంకటేశ్వరావు,బుర్ర యశ్వత్,నందిగామ శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ సభా అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భారత రాజ్యాంగమే దేశ ప్రజలందరికీ రక్షణ అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంబేద్కర్ ఆలోచన ప్రకారం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని, బిసి కులగణన గానీ, ఎస్సీ వర్గీకరణ గానీ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని, ఈ కార్యక్రమాలన్ని భారత రాజ్యాంగ ప్రకారమే జరిగాయని, అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిషలు కృషి చేసి, భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించారని, వారి జ్ఞానమే వారిని శిఖరాన నిలబెట్టిందని, అంబేద్కర్ మేధస్సును దేశమే కాకుండా ప్రపంచమే గుర్తించిందని, వారు అందరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు. వారి ఆలోచన విధానాన్ని నిరంతరం ముందుకు పోవడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని దళితుల అభ్యున్నతికి తనవంతు నిరంతరం కృషి చేస్తానని, దళితులకు ఎలాంటి సమస్యలున్న ముందుండి పోరాడుతానని, వారి హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ భారత దేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని అందించిన భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావని, ఆయన అందరికీ ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం అహర్నిషలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కృషి చేశారని, ఆయన చూపిన మార్గంలో ప్రతీ ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంతోనే మనమందరం అభివృద్ధిలోకి వచ్చామని, ఎంతో దూర దృష్టితోనే అంబేద్కర్ రాజ్యాంగాన్ని పకడ్బందీగా రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.యాకయ్య, కాంగ్రెస్ మాజీ ఫ్లోర్ లీడర్ మహాంకాళి స్వామి, సిపిఎం రాష్ట్ర నాయకులు వై.యాకయ్య, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంథని లింగయ్య, హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ వెంకటయ్య, ఎఈ రామన్, టిబిజికెఎస్ కేంద్ర కమిటీ నాయకులు వడ్డెపల్లి శంకర్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ న్యాతరి రాయమల్లు, మాజీ మేయర్ జాలి రాజమణి, వివిధ రాజకీయ పార్టీల, కుల సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తిప్పారపు శ్రీనివాస్, యుగేంధర్, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, నీరటి శ్రీనివాస్, గద్దల శశిభూషణ్, తోడేటి శంకర్ గౌడ్, సింహాచలం, మారుతి, అచ్చ వేణు, నూతి తిరుపతి, చల్ల రవీందర్ రెడ్డి, బూడిద మహేందర్, పంజా అశోక్, మహేందర్, గొర్రె నర్సింగ రావు, కనుకుంట్ల సమ్మయ్య, దూళికట్ట సతీష్, రంజిత్, గడ్డం శ్రీను, ప్రీతం, దుర్గాప్రసాద్, విజయ్, ఉదయ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు తదితరులున్నారు.పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్,తిప్పారపు శ్రీనివాస్, యుగేంధర్, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, నీరటి శ్రీనివాస్, నిమ్మకాయలఏడుకొండలు ,గద్దల శశిభూషణ్, తోడేటి శంకర్ గౌడ్, సింహాచలం, మారుతి, అచ్చ వేణు, నూతి తిరుపతి, చల్ల రవీందర్ రెడ్డి, బూడిద మహేందర్, పంజా అశోక్, మహేందర్, గొర్రె నర్సింగ రావు, కనుకుంట్ల సమ్మయ్య, దూళికట్ట సతీష్, రంజిత్, గడ్డం శ్రీను, ప్రీతం, దుర్గాప్రసాద్, విజయ్, ఉదయ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు తదితరులున్నారు.

## వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వి యుగేందర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బాబాసాహెబ్ అంబేద్కర్ అని,దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. అంబేద్కర్ ముందు చూపుతో రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షులు బాలగోని హనుమంతు గౌడ్,సభ్యులు,బొడిగె సుదర్శన్ గౌడ్, దేశపాక కృష్ణస్వామి, దంతూరి రవిశంకర్ గౌడ్, వీసం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## డా.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలో తెలంగాణ రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి నియోజకవర్గం: ఏప్రిల్ 14 ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు.భారత రాజ్యాంగ రూపశిల్పి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వతంత్ర భారత్ దేశ మొట్ట మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి డా.అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలోని కాంట ఏరియాలోని ఆయన విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన గౌరవ,మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్యఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలం ప్రతి ఒక్కరిలో ఉండాలని, కేవలం ఆయనకు పూల మాలలు వేసి నివాళులు అర్పించడమే కాకుండా ఆయన ఆశయ సాధన కోసం పాటు పడాలి అని ఆయన గొప్ప తనాన్ని ,ఆయన సమాజం కోసం చేసిన సేవలను కొనియాడుతూ రాజ్యాంగాన్ని మనకు అందించడంలో ఆయన చేసిన కృషి గురించి మాట్లాడిన మాజీ శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్న వితరణ చేసిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి గ్రామ ప్రజలకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,యువకులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి పుల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్,(శుభోదయం న్యూస్) భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి పుల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని స్థానిక ఎఫ్సిఐ ఎక్స్ రోడ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి శ్రీ గోమాస శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ లో నే గొప్ప మేధావిగా భారత అత్యున్నతమైనటువంటి రాజ్యాంగ ని రచించినటువంటి గొప్ప వ్యక్తి అలాంటి గొప్ప వ్యక్తి ఏ ఒక మతానికో కులానికో పరిమితం కాకుండా దేశ ప్రజలందరూ ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా ఆయన యొక్క ఆలోచన విధాలను కొనియాడుతూ వారి యొక్క ఆలోచనలు ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందులో



భాగంగానే మన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆయన స్మృతి చిహ్నాలు అయినటువంటి ఐదు ప్రత్యేక ప్రదేశాలను పాంచుదాం పేరిట ప్రత్యేక ప్రదర్శన తీర్థాలుగా వారి యొక్క పుట్టినరోజు అయినటువంటి ఏప్రిల్ 14న సెలవు దినంగా ప్రకటించినటు వంటి ఘనత మోడీ గారిది అని వారు కొన్ని అనడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శ్రీ క్యాతము వెంకటరమణ భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి పార్లమెంట్ కోక్ కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గోగుల రవీందర్ రెడ్డి దళిత మూర్చ మాజీ జిల్లా కార్యదర్శి జూల విజయ్ బీజేవైఎం మాజీ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి చిలుముల సాగర్ బుంగ మహేష్ అందిరాజ్ కుమార్ అజయ్ కుమార్ అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని ఘనంగా వారికి నివాళులర్పించడం జరిగింది.

## బీర్కూర్ లో తలపడుతున్న మల్లయోధులు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో ఘనంగా గజ్జలమ్మ జాతర నిర్వహించారు. మూడు రోజులు కొనసాగనున్న ఈ జాతర మొదటి రోజు రథోత్సవం నిర్వహిస్తారు గజ్జలమ్మ గుడి నుండి గాంధీ కూడలి వరకు రథం వచ్చి భక్తులకు దర్శనం ఇస్తుంది రెండవ రోజు గ్రామస్థుల ఆధ్వర్యం లో కుస్తీ పోటీలు నిర్వహిస్తారు. ఈ కుస్తీ పోటీల్లో వివిధ రాష్ట్రాల్లో నుండి మల్లయోధులు వచ్చి ఈ కుస్తీ పోటీల్లో పాల్గొనారు. సుమారు 3 గంటలపాటు కొనసాగిన ఈ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి రూ.20 రూపాయల నుండి మొదలై 5100 కుస్తీ వరకు కొనసాగింది. భారీ జనసమీకరణలో ఈ కార్యక్రమం కొనసాగిస్తూ గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అవారి గంగారం,శశి కాంత్,విజయ్ ప్రకాష్,సందీప్ పటేల్,బసవరాజు, యాట వీరేశం,గ్రామ పెద్దలు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## పూల మాల వేసి ఘన నివాళులు అర్పిస్తున్న భాజపా నాయకులు




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన భాజపా నాయకులు బీరుగోండ. అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అనే కలను నిజం చేసిప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించి భారతావనికి దిక్సూచిలా దారి చూపిన గొప్ప రాజనీతిజ్ఞుడుమహనీయుడు, రాజ్యాంగ నిర్మాతబాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు యోగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త ఆదర్శ జీవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ ఎంపీపీ బి. మోహన్



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) ఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి సందర్భంగా వర్గల్ మండల కేంద్రంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ తోపాటు వివిధ పార్టీల నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నిలువాలు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదు గొప్ప సంఘసంస్కర్త ఆయన దళితుల విద్య ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని మహిళల హక్కుల కోసం కూడా ఆయన గట్టిగా పోరాడారని హిందూ సమాజంలోని కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన ఏకైక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు ఆయన జీవితాంతం సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడారని ఆయన చూపిన బాట నేటికి మనకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు రాజా నీతిజ్ఞతతో ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగంలో ఒకటైన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత అంబేద్కర్కి దక్కిందన్నారు భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించి కులం మతం జాతి లింగ భేదం లేకుండా అందరూ సమానమైన ని స్పష్టం చేసిందన్నారు సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడి ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గదర్శకంగా ఉందన్నారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ ఆలోచనల సాధనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు ఎస్సీ వర్గీకరణ కుల గణన బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాలే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు బాలు యాదవ్, పోచయ్య, మాజీ ఎంపీపీ మోహన్, మాజీ ఎంపీటీసీలు ప్రవీణ్ గౌడ్, స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు, జై భీమ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపించిన..... ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహచర మంత్రి శ్రీధర్ బాబు



మంచిర్యాల టౌన్: ఏప్రిల్ 14 ఉమ్మడి జిల్లా బ్యూరో చీఫ్ (శుభోదయం న్యూస్): మంచిర్యాల ఐబీ స్థలంలో నిర్మిస్తున్న మాతా శిశు , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ అనంతరం పక్కనే మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఆసుపత్రి ఎలా ఉండబోతోందో ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. మాతా శిశు ఆసుపత్రి గోదావరి సమీపాన కట్టవద్దని కోరినా గత పాలకులు వినిపించుకోలేదని భట్టి అన్నారు. పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐబీ స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లే నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఏడాదిలోపు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలనను తీసుకువచ్చామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంచిర్యాలలో ఐటీ పార్కు కు నిధులు కేటాయిస్తామని చెప్పారు. మంచిర్యాల ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈసమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొనగా, డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అధ్యక్షత వహించారు. ప్రాణ హిత, చేవెళ్ల నీటి ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మంచిర్యాల వచ్చిన భట్టి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. టీఆరెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తామని భరోసాను ఇచ్చారు. మంచిర్యాల నియోజకవర్గంపై తనకు ఎంతో మమకారం ఉందని తన నియోజకవర్గ ము మధిర ఎంతో ఈ సెగ్మెంట్ అంతే ఇస్తామన్నారు. ప్రేమ్ సాగర్



రావుతో ఉన్న సాన్నిహిత్యంతో అభివృద్ధి కి తప్పకుండా సహకరిస్తామని అన్నారు. 765 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని కొనియాడారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేసిన సంచలన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి. సోమవారం హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి ,శ్రీధర్ బాబు సమక్షంలో మంత్రి పదవి తన కాకుండా పార్టీ ఫిరాయింపు వలస వాదులకు ఇస్తే ఉమ్మడి ప్రజల గొంతుకోసినట్లేనని అన్నారు. మంచిర్యాల పోరాటాలగడ్డ అన్యాయం జరిగితే ఉద్యమిస్తారని అన్నారు. బీజేపీ, బీఆరెస్ పార్టీల చుట్టూ తిరిగిన వారిని అందలం ఎక్కించవద్దని కోరారు. అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. సోమవారం మధ్యాహ్నం మంచిర్యాల వచ్చిన భట్టి సహచర మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , ఖానాపూర్ ఎమ్మెల్యే హెడ్మా బొజ్జులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం భట్టి, శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే, డీసీపీ భాస్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ శ్రేణులు, దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి కలెక్టర్ కార్యాలయం సమీపంలో హెలికాప్టర్ లో వచ్చిన భట్టి, శ్రీధర్ బాబులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఎమ్మెల్యే స్వాగతం పలికారు.

## పెరికిడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



నూజివీడు ప్రతినిధి ఏప్రిల్ 14 శుభోదయం న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నోటి 34వ జయంతి కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు బేతాళ శరత్. కృష్ణాజిల్లా యువజన నాయకుడు కొత్తూరు సాగర్. దాసరి బెనర్జీ. బేతపూడి సురేష్. సత్యప్రసాద్. పెరికిడుఅంబేద్కర్ యూత్. దొడ్డ ఉమా. చిన్నం కోటి. పాల్గొని అంబేద్కర్ ఆశయ సాధనకు జై భీములు అర్పించినారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన తుగ్గలి లోనే ఎంపీడీవో కార్యాలయంలో సోమవారము భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ రామాంజనమ్మ, ఎంపీపీ గౌరవ సలహాదారుడు హనుమంతు లు పూలమాలవేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామాంజనమ్మ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, గొప్ప సంఘ సంస్కర్త అని, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా మరియు భారత దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు వారి హక్కులను పొందే విధంగా రాజ్యాంగాన్ని రచించిన గొప్ప రచయిత రాజ్యాంగ శిల్పి అని అలాంటి మహనీయులను ఆదర్శంగా వారి జయంతి వేడుకలను జరుపుకోవడం మన అదృష్టం అని అన్నారు. అలాగే అంబేద్కర్ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు కొట్టాల వెంకటరాముడు చౌదరి ల ఆధ్వర్యంలో మండల నాయకులు పూలమాలవేసి ఈ వేడుకలు నిర్వహించారు.మరేళ్ళ లో దళిత సంఘం నాయకులు లడ్డు విజయ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వేడుకలు నిర్వహించారు. పగిడిరాయి దళిత కాలనీలో మాజీ సర్పంచ్ జనార్ధన్, ఆలూరు పోస్టుమాస్టర్ రంగన్న అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై మల్లికార్జున అంబేద్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. జొన్నగిరి, పెండేకల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో మండల ప్రత్యేక అధికారి సుధాకర్ రెడ్డి (అసిస్టెంట్ కమిషనర్ ఎండోమెంట్) హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రమేష్ ,సుంకన్న, సర్పంచ్ ఓబులేష్,విద్యాకమిటి ఛైర్మెన్ మిద్దె రవి యాదవ్ లు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోనే గోవులకు పశుగ్రాసం దానం...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోనే రాంపల్లి గ్రామంలోనే కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోని గోవులకు రాంపల్లి కి చెందిన యాపమాను లక్ష్మీ కాంత్ రెడ్డి పశుగ్రాసాన్ని సోమవారం దానం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామ ప్రజల ఆరాధ్య దైవం కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఉండే గోవులకు తాను రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని దానం చేసినట్లు ఆయన తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అనే ఉద్దేశంతో తాను గోమాతలకు పశుగ్రాసాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి కి చెందిన వై. పద్మనాభరెడ్డి ,బి. గురుదాస్ రెడ్డి, దూదేకొండ సుధాకర్, కర్నూల్ మహేంద్ర ,కర్నూల్ జగన్, రాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాలం నర్సింహారావు పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):యాలం నర్సింహారావు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుయాలం నర్సింహారావు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి అని బిఆర్ఎస్ పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు మంగపేట మండలం మొట్లగూడెంకు చెందిన రైతు యాలం నర్సింహారావు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఇటీవలే కురిసిన భారీ వర్షానికి 15 ఎకరాల్లో వరి, రెండెకరాల మిర్చి, ఐదెకరాల్లో మొక్కజొన్న దెబ్బతినడం తో ఆందోళనకు గురై పురుగుల మందు తాగి మాక్స్ కేర్ హాస్పిటల్ లో మృత్యువుతో పోరాడి చివరికి తుదిశ్వాస విడిచిన యాలం నర్సింహారావు సోమవారం రోజు న వారి స్వగృహంలో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని 40లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఎసి ఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, నరేందర్, పూజారి శ్రీను,శ్రీనివాస్ చారి,యాలవర్తి శ్రీనివాస్ , పిఎసిఎస్ డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్, తుక్కని శ్రీనివాస్,పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ,సోషల్ మీడియా వారియర్స్ , కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగినాయి ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం బిజెపి అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల ఆచరణ బీజేపీ తోనే సాధ్యం . అని అన్నారు ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందరేశ్వరి గారి ఆదేశానుసారం మరియు ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీ సెగ్గం శ్రీనివాసులు గారి సూచనల మేర కు దోర్నాల మండలం నందు దోర్నాల బిజెపి మండల అధ్యక్షులు సూరవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయం అని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యంగా వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ కృషి ఉందన్నారు అసమానతలు లేని సమాజం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనునిత్యం పరితపించారన్నారు

## వెలుగు డి ఆర్ డి ఏ ఆఫీసులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ) ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం. రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా దోర్నాల మండలం లోని వెలుగు డి.ఆర్.డి.ఏ అఫీస్ లో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది అని అన్నారు భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘం అని అన్నారు దేశానికి ఆయన అందించిన సేవలు అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని దోర్నాల ఇన్చార్జి ఏపిఎం మూల వెంకీ రెడ్డి కొనియాడారు ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ జె మల్లీశ్వరి విఓఏ లు పాల్గొన్నారు

## ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులను అభినందించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . ఈ సందర్భంగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ను బహుకరించి, వారి తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు, కూటమి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14వ తేదీ నుండి 20 తేది వరకు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాలోని అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అగ్నిమాపక కేంద్రాధికారి దోర్నాల సిహెచ్ హరిబాబు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20 తేది వరకు అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన బొంబాయి వాడరేవులో ఆయుధాల గన్ పౌడర్ కలిగిన పోర్ట్ స్ట్రీకింగ్ నౌకలో అగ్ని ప్రమాదం సంబంధించిన అన్నారు. అది పేలిపోయి హార్బర్ లో ఉన్న అనేక నౌకలు ఇతర బిల్డింగులకు వ్యాపించింది. ఈ ప్రమాదంలో 336 మంది ప్రజలు 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోయినారన్నారు. వారి సంస్మరణార్థము ప్రజలకు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు తెలియజేయడము నిమిత్త%శీ% ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకొనుచున్నాము ఈ సంవత్సరము అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అను నినాదంతో అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందుకు గాను ఏప్రిల్ 14వ తేదీన వివిధ అగ్ని ప్రమాదాలలో అమరులైనటువంటి అగ్ని బటులకు నివాళులర్పించామన్నారు. అగ్నిమాపక కేంద్రం నందు అనేక ప్రమాద మరియు రిస్క్ సందర్భాలలో ఉపయోగించు పరికరాలను ప్రజలందరూ తెలుసుకొను ఉపయోగార్థం ప్రదర్శన కొరకు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాద నివారణకు చర్యలను ప్రజలు లోనికి విరివిగా తీసుకువెళ్లే నిమిత్తము కరపత్రాలు ముద్రించి ఆవిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వేడుకలు కూడా జరుపుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ 134 జయంతిని ఘనంగా జరుపుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దోర్నాల అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంఈ రోజు దోర్నాల లో యర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆదేశాల మేరకు భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు ..

# దేశానికే దిక్సూచి అంబేద్కర్



త్రిపురాంతకం, ఏప్రిల్ 14 శుభోదయం విలేఖరి గుత్తా చిన్న మూర్తయ్య: త్రిపురాంతకం మండలంలోని స్థానిక అంబేద్కర్ కళాప్రాంగణంలో సోమవారం డా. బి. ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు,ఈ సందర్భంగా డా. యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ భరతామాత ముద్దుబిడ్డ, ప్రముఖ భారతస్వాతంత్ర్య సమరయోధుడు , గొప్పసంస్కర్త , ప్రపంచమేధావి , బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి , రాజనీతిజ్ఞుడు , ఆర్థికవేత్త , విద్యావేత్త , సంస్కారరత్న , నిత్యచైతన్యశీలి , నిరంతర స్ఫూర్తిప్రదాత , ఆదర్శప్రాయుడు , మార్గదర్శి , భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న, భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖామంత్రి భారతరత్న మాన్యశ్రీ డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్ చిన్నతనంలోనే కులవివక్షతను ఎదుర్కొని, గుడికి బడికి దూరంగా ఉండి ఉన్నత విద్యని అభ్యసించి భారత రాజ్యాంగాని రచించి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆశ జీవిగా నిలిచి, భారతదేశ చరిత్రనే తన తలపాగగా చుట్టుకున్న ఓ మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య మరియు అంబేద్కర్ యూత్, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయసమాజానికిఅంబేద్కర్ ఆదర్శప్రాయుడు



(శుభోదయంన్యూస్) బిట్రగుంట: భారతీయ సమాజానికి బి.ఆర్ అంబేద్కర్ ఎప్పటికీఆదర్శప్రాయమని, భారతదేశంగొప్పప్రజాస్వామ్య, గణతంత్ర,లౌకికరాజ్యంగా వర్ధిల్లడంవెనుక ఆయనకృషి ఎంతైనాఉందని,ఆయనజయంతి సందర్భంగాఆయనకునివాళుల ర్పించడంభారతదేశపౌరులుగా అందరిబాధ్యతఅనిపలువురు వక్తలుఅంబేద్కర్ సేవలను కొనియాడారు.భారతరాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వజన్మదినవేడుకలను బోగోలుఅంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహంవద్ద సోమవారంఘనంగా నిర్వహించారు.మండలజడ్పిటిసి సభ్యురాలుమద్దిబోయినకీర్తన, మండలపరిషత్ అధ్యక్షురాలు మేకలసుజాత,మండల తెలుగుదేశంకన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు,వైకాపాకన్వీనర్ మద్దిబోయినవీరరఘు,బిజెపి అధ్యక్షుడువీరాలశ్రీనివాసులు, సిపిఎంనాయకులుతుమ్మల వెంకయ్య,చల్లనరహరి,ప్రముఖ వైద్యుడుకొర్రచంద్రశేఖర్, పలువురుదళితసంఘం నాయకులుఅంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసిఘనంగా నివాళులుఅర్పించారు.అనంతరండాక్టర్ చంద్రశేఖర్ పారిశుద్ధ్యకార్మికులకునూతనవస్త్రాలనుఅందజేశాడు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 134వ జయంతి ఉత్సవాలు



సంస్థాన్ నారాయణపురం: ఏప్రిల్ 14(శుభోదయం) న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీ నాయకులు ప్రజా సంఘాలు యువజన సంఘాలు వివిధ కులల నాయకులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆలోచనలు వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తి పొందాలన్నారు.బడుగు బలహీన వర్గాల జాతులు దళితులు సమాజంలో ఆత్మగౌరవంతో జీవించాలంటే విద్యా ద్వారానే సాధ్యమని ఉన్నత విద్యావంతులై సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, దోనూరి వీరారెడ్డి, ఉప్పల లింగస్వామి, సుర్వి యాదయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, శివరాత్రి విద్యాసాగర్, తెలంగాణ బిక్షం, సుర్వి రాజు గౌడ్,దొడ యాదిరెడ్డి, శ్రీనివాసచారి, సంఘం నాయకులు మహేశ్వరం కృష్ణయ్య, బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, కట్ట లింగయ్య, గుండమల్ల మల్లేష్, మహేశ్వరం స్వామి, కట్ట గాలయ్య, కృష్ణ,గుండమల్ల నరేష్, రమేష్, లింగస్వామి, సాయిలు, సత్యనారాయణ, యాదయ్య, శంకరయ్య, సోమేశ్వర్, నరసింహ, కట్ట నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్)ఈరోజు పామూరు పట్టణంలో భారత్ రాజ్యాంగ నిర్మాత 134వ జయంతి సందర్భంగా ముస్లిం సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్.బీ.ఆర్. అంబేద్కర్ గారికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హుస్సేన్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ పామూరు మండల ఉపాధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మండల కార్యదర్శి ఎస్ డి మౌలాలి మండల ప్రచార కార్యదర్శి షేక్ సలాం ఖాజా మొహిద్దీన్ షేక్ షరీఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మద్దిశెట్టి శ్రీనివాసులు25వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి ఆకుపాటి వెంకటేష్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): మద్దిశెట్టి శ్రీనివాసులు 25వ వర్ధంతి కార్యక్రమ సోమవారం దర్శి మాజీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ లక్ష్మీ నరసాపురం పురంస్వగ్రామంలో 25వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మరియు జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్, జనసేన సెంట్రల్ కమిటీ సభ్యులు రమేష్, బైరెడ్డి జయరామిరెడ్డి,పాలపర్తి వెంకటేశ్వర్లు, డాక్టర్ గద్దె ఏడుకొండలు, మద్దిశెట్టి రవి, టి మల్యాద్రి రెడ్డి, నర్సింగ్ పోతులూరయ్య,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అల్ ఇండియా కాంపిటీషన్లో ఫస్ట్ ప్రైస్ సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన అల్ ఇండియా లెవెల్ పోటిల్లో అత్యుత్తమ ప్రతిభ చూపి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆరవ తరగతి వల్లపూశెట్టి. సుశాంత్, నాలుగవ తరగతి వేముల. సుజయ్ విష్ణువర్ధన్ ఇద్దరు విద్యార్థులు టాబ్స్ సాధించి తమ ప్రతిభ చాటారు. విజేతలకు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బహుమతులని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమం లో ఏజిఎం అంజయ్య, అనిల్, ప్రిన్సిపాల్ జిలాని బాషా, కోర్డినేటర్స్ వీరా, శ్రీను డీన్ నాగిశెట్టి కిషోర్, 10 ఇంచార్జి గుత్తి మహిత్, సుకుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రూరల్ తహశీల్దారు కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): జిల్లా పరిధిలోని రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్య శ్రీనివాసులు మరియు డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సత్య శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరావు మాట్లాడుతూ హిందూకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని, కామన్ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాలలో కూడా చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి ఆదర్శనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ జయంతి వేడుకలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, మండల సర్వేయర్ శివప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ సుబ్బరామయ్య, వీఆర్వోలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నంది వస్త్రాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నగర కంటి విమల, నగర కంటి సుబ్బారావు, నగర కంటి సుబ్రహ్మణ్యం నూతనంగా ప్రారంభించిన నంది వస్త్రాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారాపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొని నంది వస్త్రాలయం ప్రోప్రైటర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా దారపనేని, బైరెడ్డి మాట్లాడుతూ తమకు అత్యంత సన్నిహితులైన నగర కంటి వారు నూతన వ్యాపారాన్ని పామూరులో ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. వారి వ్యాపారాభివృద్ధి దేదీప్యమానంగా వెలువందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు, కృష్ణ,

# సంస్కరణలకు ఆద్యుడు బాబాసాహెబ్ డా బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ విలువలను పాటించడమే డా బి.ఆర్. అంబేద్కర్ గారికి నిజమైన నివాళి



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్):అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గన్నవరం లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ భారతదేశ రాజకీయాల్లో స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఎంతోమంది రాజకీయ నాయకులు ఉన్నప్పటికీ విదేశాల్లో పర్యటించి తిరిగి భారతదేశానికి వచ్చి స్వాతంత్రం కోసం పోరాడిన వ్యక్తులు జాతిపిత మహాత్మా గాంధీ గారిని గుర్తు చేసుకుంటూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు బాబాసాహెబ్ డాఎఎ బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి 1952 వ సంఎఎలో హిందూ యాక్ట్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వాలని ఆనాడే ప్రతిపాదించినప్పటికీ ఆ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంతో తన పదవికి రాజీనామా చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కొనియాడారు.రాజకీయాల్లో చట్టాలకు, శాసనాలకు, సాంప్రదాయాలకు విలువ ఉండాలని భావించి ఆ రోజుల్లోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన పదవికి రాజీనామా చేయడం ద్వారా తన భావాలను వ్యక్తపరిచారని, ఆ సాంప్రదాయం రాజకీయాలు ఉన్నతంగా ఉన్న కొంతకాలం కొనసాగినప్పటికీ నేడు అలాంటి పరిస్థితులు లేవని అన్నారు.1952 వ సంఎఎలో హిందూ యాక్ట్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినట్లయితే ఆ రోజుల్లోనే దేశవ్యాప్తంగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వచ్చి ఉండేదని అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. కానీ 1985, 86 కాలం మధ్య స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ చట్టాన్ని రూపొందించారని తెలిపారు.అంబేద్కర్ గారి 127 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం స్వాగతించదగిన విషయమే అయినప్పటికీ, రాజ్యాంగ విలువలను పాటిస్తేనే డాఎబి.ఆర్.అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని అన్నారు.1952 వ సంఎఎలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ ప్రతిపాదించిన బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందనప్పటికీ దాదాపు 33 సంఎఎ తర్వాత స్వర్గీయ ఎన్టీఆర్ దాన్ని చట్టంగా చేశారని, సమాజంలో ఎవరైనా చట్టాలకు అతీతులు కాదని వాటిని అనుసరించి నిర్ణయాలు అమలు చేయాలని తెలుపుతూ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు చట్టాలను గౌరవించి కనీసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి జయంతి రోజునైనా స్వర్గీయ ఎన్టీఆర్ అమలులోకి తెచ్చిన చట్టాన్ని అనుసరిస్తూ ఆయన సోదరీమణి శ్రీమతి షర్మిల గారికి న్యాయం చేయాలని సూచించారు.ఎన్డీఏ కూటమి నియమిస్తున్న నామినేటెడ్ పదవుల్లో, తెలుగుదేశం పార్టీ నూతనంగా నిర్మించబోయే కమిటీల్లో కూడా మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన వారికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దయాల రాజేశ్వరరావు, బోడపాటి రవి కుమార్, జాస్తి శ్రీధర్, చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), దొంతు చిన్న, మూల్పూరి సాయి కళ్యాణి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, గుండపనేని ఉమా వరప్రసాద్, పుట్టా సురేష్, బుస్సే నాగప్రసాద్, మేడేపల్లి రమ, దేవినేని సులోచన రాణి, తంగిరాల శ్రీనివాసరావు, బడుగు ఝాన్సీ, చేబత్తిన సుజాత, కాసర్నేని రంగబాబు, బత్తిన అమల దాసు, అట్లూరి శ్రీనివాసరావు, గార్లపాటి రాజేశ్వరరావు, మండాది రవీంద్ర, మొవ్వ వేణుగోపాల్, చలసాని శ్రీనివాసరావు, మాదాల శ్రీనివాసరావు, మద్దినేని వెంకటేశ్వరరావు, పడమటి రంగారావు, జాస్తి మురళి, కిషోర్, కంచర్ల సూర్య ప్రకాష్, మాతంగి వెంకటేశ్వరరావు, తిరువీధి రంగారావు, తిరువీధి నరేష్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ : మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల రిపోర్టర్ / మోహన్ (శుభోదయం న్యూస్ ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బొమ్మలసత్రం లో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం స్థానిక మున్సిపల్ ఆఫీస్ ఆవరణంలో నూతనంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్.న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారని, ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహనీయుడు అంబేద్కర్ అని మంత్రి ఫరూక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నారు అని,అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ , మున్సిపల్ కమిషనర్ , ప్రభుత్వ అధికారులు , ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు , కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు , దళిత సంఘాల నాయకులు , ప్రజా సంఘాల నాయకులు , తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



నంద్యాల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): జిల్లా పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుగుణశ్రీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీపీ శెట్టి ప్రభాకర్. ఈ సందర్భంగా ఎంపీడీవో సుగుణ శ్రీ మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కరనీ కొనియాడారు. ఎంపీపీ శెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వీరవల్లి గ్రామంలో ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్యదాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని వీరవల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు వీరవల్లి సర్పంచ్ పిల్లాఅనిత అంబేద్కర్ సేవలు ఏ కులం వారు, ఏ మతం వారు మరువలేనివి అన్నారు. స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్లో రాజ్యాంగ నిర్మాత మహానుభావుడైన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశ నాయకులు గుండపనేని ఉమా వరప్రసాద్ , పిల్లా రామారావు, రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు భారీ సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నున్న గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్): అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు జరిగగాయి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులతోపాటు వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



## డా అంబేద్కర్ చేసిన కృషి మరువ లేనిది : గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి




గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ (శుభోదయం న్యూస్): ఈ రోజు గన్నవరం తహసీల్దార్ ఆఫీసు దగ్గర ఉన్న డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దా ఆయన 134 వ పుట్టినరోజు కార్యక్రమం వవైస్సార్సీపీ గన్నవరం నియోజకవర్గం ఆధ్వర్యంలో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి గారి నాయకత్వన ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ .ప్రతి ఒక్కరికి సమాన విలువలు ఉండాలనే ఆకాంక్షతో సమానత్వపు హక్కు సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మానవజాతి మనుగడ ఉన్నంతవరకు మరువలేదని తెలిపారు.పౌరునినైతికాభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి అని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయనస్ఫూర్తితోనేముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్



రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలంలో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బాబా సాహెబ్ ఆలోచనలతో, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పాలన చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని కొనియాడారు. జీసస్ క్రిస్ట్ జన్మదినం తర్వాత ప్రపంచ దేశాలు మొత్తం జన్మదిన (జయంతి) వేడుకలు నిర్వహించే గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంపీటీసీ తిరివిది రవి గారు, చిన్నవుటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వినయ్ గారు,వైస్సార్సీపీ మైనార్టీ రాష్ట్ర నాయుకులు చిన మస్తాన్ గారు, గొల్లనపల్లి నాయుకులు పీ శోభనద్రి గారు, బి బి గూడెం నాయుకులు కాట్రూ ధర్మారావు గారు, పద్మ, రజిని,చిక్కవరం నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన జడ్డా నారాయణమ్మ




త్రిపురాంతకం, ఏప్రిల్ 14 (శుభోదయం న్యూస్ ) విలేఖరి గుత్తా చిన్న మూర్తయ్య : మండలంలోని మిట్టపాలెం గ్రామ నూతన సర్పంచిగా జడ్డా నారాయణమ్మను గ్రామ కార్యదర్శి పగడాల శ్రీనివాసులు ప్రమాణ స్వీకారం చేయించారు. జడ్డా నారాయణమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊట్ల సీతారామయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమర్తి వెంకట నారాయణ,వంగల్లి శ్రీను, వూట్ల సుబ్బారావు, కే సుబ్బయ్య యలమర్తి శ్రీను, జంపాల రామ సుబ్బారావు గ్రామ పార్టీ అధ్యక్షుడు నెమలపురి సురేష్ నెమలపూరి పేరయ్య మకాం దానయ్య తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ శీనివాసరావు (శుభోదయం నూస్): గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాలమేరకు భారత రాజ్యంగా పితామహుడు, సంఘ సంస్కర్త, భారతరత్న, డాక్టర్. భీమ్ రామ్ రామ్ జీ అంబేద్కర్ జయంతి సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమలో పట్టణంలోని తెలుగుదేశం జనసేన మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు మరియు ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## కమ్మపల్లి గ్రామ ఎస్సీ కాలనీ నందు ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం కమ్మపల్లి గ్రామం ఎస్సీ కాలనీ నందు పోకూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతిని అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు మహిళలు కు ఎంతో ఉత్సాహంగా కేకులు చాక్లెట్స్ చల్లని మజ్జిగ పంచడం జరిగింది ఈ కార్యక్రమానికి నర్రవుల గోపాల్ నాయుడు %జూజూ% చౌదరి సంక్రాంతి, రవి నాయుడు ఎల్లంటి రాజా దాసరి హరిబాబు శ్రీరామ్ పవన్ కుమార్ కోటి నాయుడు పోలంరెడ్డి రెడ్డి కోటేశ్వరరావు పోతల మని దాసరి సింహాద్రి నాగరాజు కొమ్ముల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన..... వెంకటగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్ ): ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారు. సమానత్వం, సాధికారతను అందించారు. వైయస్సార్సీపి పాలన అంబేద్కర్ ఆశయాలతో సాగితే నేటి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని అణగారిన వర్గాలకు గౌరవం, న్యాయం అందించడానికి మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని, విజయవాడలో ప్రతిష్టాత్మకంగా 206 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించగా, కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే దానిని ఓర్చుకోలేని నాయకులు ఆ విగ్రహం వద్ద వైఎస్ జగన్ పేరును తొలగించారని గుర్తు చేశారు. రాళ్లపై పేర్లను తొలగించవచ్చని ప్రజల మనసుల్లో మాజీ సీఎం వైఎస్ జగన్ స్థానం పరిలమన్నారు. 2027లో జమిలి ఎన్నికలు వస్తున్నాయి అని, వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు తథ్యం అని స్పష్టం చేశారు వెంకటగిరి మున్సిపల్ చైర్పర్సన్ పై అవిశ్వాసం లో వైఎస్ఆర్సిపి విజయం, టీడీపి పతనానికి నాంది గా నిలిచి రాష్ట్రంలో ప్రకంపనులు సృష్టించిందన్నారు అవిశ్వాసంలో టిడిపి ప్రలోభాలు కుట్రలు ఫలించక చివరకు అవిశ్వాస తీర్మానం వాయిదా వేయించాలన్న టిడిపి ప్రయత్నం ఫలించలేదని తెలిపారు.

## నేదురుమల్లిని కలిసిన డి.వడ్డీపల్లి నాయకులు



వెంకటగిరి నియోజకవర్గం, శుభోదయం న్యూస్: వెంకటగిరి నియోజకవర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని సోమవారం నాడు వెంకటగిరిలో తన నివాసంలో కలిశారు డి. వడ్డిపల్లి గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మండల అధ్యక్షులు వెలికంటి చెంచయ్య వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ఒలిపి ఆంజనేయులు ఎంపీటీసీ సమాధి చెంచయ్య నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలను గురించి సమీక్షిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచన మేరకు పార్టీకు మరింత అభివృద్ధికి బలోపేతం కు సమిష్ఠగా కృషి చేయాలని చేయాలని సూచించారు.

## డక్కిలిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలంలోని ఎన్టీఆర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి మన డక్కిలి మండల తాసిల్దార్ ఎం. శ్రీనివాసులు పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించడం అన్నది మనందరికీ ఒక గొప్ప పండుగ లాంటి వాతావరణము అని చెప్పారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం నుండి కమ్మపల్లి రోడ్డు లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరకుఅంబేద్కర్ నినాదాలతో పెద్ద వ్యక్తులు ర్యాలీతో అక్కడికి వెళ్లడం జరిగింది.అక్కడ కూడా మన తాసిల్దార్ ఎం శ్రీనివాస్ చేతుల మీద గాని పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. డక్కిలి మండలం అంబేద్కర్ సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ సమతా సైనిక అధ్యక్షుడు రాజా మరియు సమతా సైనిక్ దళ్ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోదుడన్నారు. ప్రభుత్వ పథకాలు చెందాలని, సామాజికంగా, ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహౌన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్ డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం లోని ఆదిత్య స్కూల్ వద్ద రవణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు ఉచితం మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ క్యాంప్ ఒక్క ముఖ్య ఉద్దేశం ఎముకలు సమస్యతో బాధపడుతున్న వారు మరియు ఉచిత ఓపి కార్డు ఇవ్వడం జరుగుతుందని ఈ కార్డు వల్ల ఉండే ఉపయోగాలు సంవత్సరం మొత్తం ఉచిత ఓపి మరియు ఎక్స్ మరియు ల్యాబ్ మరియు మందుల పై రాయితీ ఉంటుందని ఎన్టీఆర్ వైద్య సేవ ఈ హెచ్ ఎస్ ద్వారా ఎంపనెల్ట్ హాస్పిటల్లో ఉచిత ఆపరేషన్లు చేయబడునని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.






శుభోదయం
మంగళవారం -15-ఏప్రిల్-2025

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈరోజు పామూరు పట్టణంలో భారత్ రాజ్యాంగ నిర్మాత 134వ జయంతి సందర్భంగా ముస్లిం సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్.బీ.ఆర్. అంబేద్కర్ గారికి ఘనంగా పూలమాలలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హాజీ గౌస్ కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు షేక్ హుస్సేన్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్ పామూరు మండల ఉపాధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మండల కార్యదర్శి ఎస్ డి మౌలాలి మండల ప్రచార కార్యదర్శి షేక్ సలాం ఖాజా మొహద్దీన్ షేక్ షరీఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హత్య గురించి దర్యాప్తు చేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఆదివారం పామూరు పట్టణంలోని ప్రశాంతినగర్ నందు హత్య జరిగిన ప్రాంతాన్ని , హతురాలు నివసిస్తున్న ఇంటిని పరిశీలించి బాధితురాలు కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరిస్తున్న పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ గారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యానికి , మత్తు పదార్థాలకు బానిసలై క్షణిక ఆవేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం, భార్యాబిడ్డలు, తల్లిదండ్రులు చిన్నాభిన్నం అయ్యారని అన్నారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించిన గుంటగాని పేతురు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈరోజు పిసి పల్లి మండలం లో బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత రైతు, ఎస్.సీ, ఎస్.టి, బీ.సీ, మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గుంటగాని పేతురు గారు పి.సి. పల్లి మండల కేంద్రంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహనికి గజమాలతో ఘనంగా నివాళి అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పేతురు గారు మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ మేధావి డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పి.సి. పల్లి మండల పరిధిలో నాయకులు మరియు దళిత బిడ్డలు అందరూ కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం లో పొందుపరిచిన హక్కుల వల్లనే ఈ రోజు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు సమాజంలో ఉన్నతంగా జీవిస్తున్నారు. దానికి ముఖ్య కారణం ఆ మహనీయుడు. కేవలం దళిత జాతికి మాత్రమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలందరికీ బాబా సాహెబ్ దేవుడు అని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లనే నేడు విధ్య , వైద్యం, ఉపాధి, ఉద్యోగాలు, ఈ సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ పదవులు అందరికీ అందుతున్నాయంటే దానికి ముఖ్య కారణం ఆ మహానుభావుడు రాసిన రాజ్యాగం. కనుక అంబేద్కర్ గారి ఆశయాలను సమాజంలో అందరికీ అవగాహన కల్పించి వారిని చైతన్య పరచడమే డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు గారు, రాష్ట్ర యువత అధ్యక్షులు గుంటగాని.రాంప్రసాద్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురహరి శ్రీనివాసులు, పీసీ పల్లి మండలాధ్యక్షులువేమూరి రామయ్య గారు, ప్రకాశం జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోమటికుంట్ల.వీరయ్య గారు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కనపర్తి. సామ్సన్ గారు మరియు స్థానిక నాయకులు పులి. ప్రతాప్ గారు, గుంట గాని జోసెఫ్, ఎబిలైజర్, మాజీ ఎం.పీ.టీ.సీ. మాలకొండయ్య గారు, పెద్ద ఇర్లపాడు మాజీ సర్పంచ్ గోపిరెడ్డి.నరసింహారెడ్డి గారు, పాలూరి.మహేంద్ర గారు, గురవయ్య గారు. మరియు స్థానిక సంఘ సభ్యులు పాల్గొని అంబేద్కర్ గారికి ఘనంగా నివాళి అర్పించారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి యార్లగడ్డ భరోసా



గన్నవరం, నియోజకవర్గం- ఇంచార్జ్ సురేష్ ( శుభోదయం న్యూస్): గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామపంచాయతీ పరిధిలోని దావాజీ గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా గారి పెద్ద కుమారుడు షేక్ షరీఫ్ (15 సంఎ) ఇటీవల దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై గాయపడగా చిన్న అవుటపల్లి లోని పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ లో టెస్టులు నిర్వహించి ఇంటర్నల్ బ్లీడింగ్ అవ్వడం వల్ల బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయిందని, సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు షేక్ కరీముల్లా గారు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గారి దృష్టికి విషయం తెలియజేయగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు హైదరాబాద్ లోని వారి స్నేహితులు ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కాకర్ల రవికుమార్ గారితో ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు మాట్లాడిఅపెక్స్ హాస్పిటల్ డాక్టర్ రమేష్ గారిని సంప్రదించి వారి సూచనల మేరకు అపెక్స్ హాస్పిటల్ నందు అర్ధరాత్రి 3 గంటలకు శస్త్ర చికిత్స చేయించడం జరిగింది.ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు గారు ఈరోజు మధ్యాహ్నం అపెక్స్ హాస్పిటల్ కు వెళ్ళి షేక్ కరీముల్లా గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వైద్య సిబ్బందితో చర్చించారు.చికిత్స పొందుతున్న షేక్ షరీఫ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పామూరు వైయస్ఆర్ సీపీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఈ రోజు భారత రాజ్యాంగ రూపశిల్ప, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మరియు మండల నాయకులు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్గొప్ప ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వంతో సామాజిక న్యాయాన్ని, దేశ సమగ్రతను సాటి చెప్పిన, భారతజాతి ముద్దుబిడ్డ, అంటరానితనం వివక్షలపై, అలుపెరుగని పోరు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు... అంబేద్కర్ భావజాలం ఆయన స్ఫూర్తిగా జగనన్న పాలన చేసారని అన్నారు..అంబేద్కర్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అన్నారు. అసాధారణమైన మేధాశక్తి కలిగిన అంబేద్కర్, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన చదువును కొనసాగించారని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. బరోడా మహారాజు సాయంతో కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్లో చదివి అర్థశాస్త్రం, న్యాయశాస్త్రం మరియు



రాజనీతి శాస్త్రాలలో అత్యున్నత డిగ్రీలు పొందారు. ఆయన జ్ఞాన సంపద అపారమైనదన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యులన్నారు. భారత దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ఏపీలో అమలు కావడం లేదన్నారు. జగనన్న నాయకత్వంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అడ్డుకుని అంబేద్కర్ రాజ్యాంగం అమలుకై పోరాడుతామన్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ మాట్లాడుతూ 2028 జమిలి ఎలక్షన్స్ వచ్చిన లేదా 2029 సాధారణ ఎలక్షన్స్ వచ్చిన గా దద్దాల నారాయణ యాదవ్ గారిని గెలుపుంచుకొని %.నా% జగన్ మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా చేయాల్సిన భాద్యత మన అందరిది అని చెప్పారు. ముందుగా డిపో వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ, సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ భాష,షేక్ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య, అంబటి కొండారెడ్డి, గంధం ఏసు రత్నం,శ్రీరామ శ్రీనివాసులు, చేనికల శ్రీనివాసులు,తాతపూడి రాము, మిరియం రామారావు, ముడిమాల అనంతరెడ్డి, వీరంరెడ్డి మస్తాన్ రెడ్డి, మేడబలిమి గురవయ్య,బద్రిస్వామి రంగారెడ్డి,ఎం 80 నాయబ్ రసూల్,షేక్ ఖాజావలి,పోలిబోయిన నరసింహ రావు, సీ. హెచ్ మాల్యాద్రి, తుపాకుల ఆంజినేయులు రెడ్డి, పోతుల రమేష్, కందుల శివరామిరెడ్డి, పిన్నిక రత్తయ్య, షేక్ బారాషరీఫ్, కర్లపూడి తిరిపాలు, పాలేటి ప్రేమ్ కుమార్, పిరికిటి వెంకట నారాయణ, పోలు బాలిరెడ్డి,సూరిపోగు మాల్యాద్రి,ఇర్రి వినోద్ రెడ్డి, మితికాల బాలకృష్ణ, మర్రి రాజు, దండు నారాయణ రెడ్డి, ఉడుముల ఆదినారాయణ, కోటపాటి రమణారెడ్డి, చింతలపూడి మల్లికార్జున రెడ్డి, మూలే కోటిరెడ్డి, బోయళ్ల మాధవ, బోయళ్ల తిరుపాలిరెడ్డి, బోయళ్ల మహేష్, షేక్ రసూల్, షేక్ రసూల్ ఖాన్, షైక్ రసూల్,కె. బాలసిద్దయ్య, షేక్ రసూల్,వి. బాలబ్రహ్మాచారి, మేడబలిమి దిలీప్, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, బోసురెడ్డి, మారంరెడ్డి మాలకొండారెడ్డి, శ్యామల మాల్యాద్రి రెడ్డి, చెనికల వెంగళరావు,జక్కు సుబ్బారెడ్డి, వినవాసులు, పోలు మోహన్, మన్నెపల్లి ప్రతాప్,తాతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అట్లూరి యాకోబు, యోహాన్, కె. కృపనాథ, బద్దెపూడి జార్జీ, దాసరి సత్యం, షేక్ నాగూర్ భాష, చల్లగొలుసు మాల్యాది,కసిరెడ్డి శ్రీనివాసులరెడ్డి,థమ్సప్ మహబూబ్ బాషా, సీహెచ్ సంజీవయ్య, సీహెచ్ చక్రి, కోడూరి రామసుబ్బారెడ్డి, వాకమళ్ల నరసింహారెడ్డి, గంధం చిన్న పెద్దయ్య, కర్లపూడి తిరుపాలు, కర్లపూడి లింగయ్య, కాకు గంగయ్య, పందిటి దానమయ్య,మేడబలిమి శివకుమార్, మేడబలిమి శివరామయ్య, పావులూరి నారాయణ,కర్లపూడి నారాయణ,కర్లపూడి గోపాల్, తాతపూడి నరసయ్య, తాతపూడి యోసయ్య, తాతపూడి రోశయ్య, తాతపూడి ఎలీషా,బండారి కిరణ్, ఒంగోలు జాన్సన్, పాలేటి విజయకుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి. సిఐ మేడ శ్రీనివాసరావు..




ఒంగోలు, శుభోదయం న్యూస్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి. మండవమురళీకృష్ణ...జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఒంగోలు సంతపేటలోని డిఆర్ ఎం ఎం మున్సిపల్ హై స్కూల్ నందు గత మూడు రోజులుగా జరిగిన పోటీలలో విజేతలకు ఈరోజు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జై భీమ్ ఫౌండేషన్ సెక్రెటరీ చిక్కాల కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఒంగోలు టూ టౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుకు పేదరిక అడ్డు కాకూడదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా నేటి యువత చదువులో బాగా రాణించాలని కోరారు. సూర్యశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు చేశారు. మానవత సేవా సంస్థ అధ్యక్షుడుమారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ కబడ్డీ వాలీబాల్ కర్ర సామి విలువిద్య క్రికెట్ తదితరు పోటీల్లో 400 మంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేంద్ర వదన్. అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వడ్డెంపూడిసుజాత రావు .సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్రావు సూర్య శ్రీ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ .ఏజే సొల్యూషన్ డైరెక్టర్ ప్రియా . పర్రె వెంకట్రావు. వై మల్లికార్జున రావు. పి ఈ టి. టీచర్ అశోక్. జనార్దన్ తదితరులు ఈ బహుమతి సభలో పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : ఉప్పలపాటి హరిబాబు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ప్రపంచంలో రెండోవ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థకు పురుడు పోసిన దార్శనీకుడు.భారత జాతి ఔన్నత్యానికి మచ్చగా మారిన కులవ్యవస్థ నిర్మూలనకు నడుంకట్టిన ధీశాలి, శక్తివంతమైన ఆధునిక ఆర్థిక వ్యవస్థకు బాటలు వేసిన భారతరత్న డా?? బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా. వారి ఆలోచనలనూ, ఈ దేశం కోసం కన్న స్వప్నాలను స్మరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసిన ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు తదుపరి మాట్లాడుతూప్రజాస్వామ్య ప్రేమికులు అందరూ.అంబేద్కర్ వాదులేఅంబేద్కరిజమంటే ఇతర కులాలను, మతాలను ద్వేషించడం కాదు కులమతాలకు అతీతంగా అందరూ సంతోషంగా జీవించే భారతీయ సమాజాన్ని నిర్మించుకుందాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ అసిస్టెంట్ రత్నకుమార్, బిల్ కలెక్టర్ కృష్ణవేణి, నవీన్, గుత్తి మహేష్, మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను విద్యార్థినులు తెలిపారు. అనంతరం అధికారులు, నాయకులు మాట్లాడారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ఈ దేశంలో అంటరాని తనాన్ని దూరం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ భారత రాజ్యాంగం తుంగలో తొక్కిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం, ఎక్కడ కూడా ఎస్సీ ఎస్టీబీసీ, మైనార్టీ లోన్లు ఇవ్వకుండా పేదలను మోసం చేసింది వైసీపీ, కూటమి



ప్రభుత్వంలోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, విద్యార్థులకు న్యాయం చేకూరుస్తున్నమన్నారు. దళితులను ఉన్నత స్థానంలో కూటమి ప్రభుత్వం నిలబెడితే వైసీపీ ప్రభుత్వంలో దళితులను హత్యలు చేసి డోర్ డెలివరీలు చేసిన ఘనత వైసిపి అన్నారు. పేద, ధనిక తేడా లేకుండా, అగ్రవర్ణాలు, దళితులు తేడా లేకుండా సహపంక్తి భోజనం పెట్టిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు భారత రాజ్యాంగం పట్ల ఉన్న విశ్వాసంతో నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జ్ఞాన ప్రసూనాంబ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): రెంటచింతల మండలం పాల్వాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. పూజ కార్యక్రమాల అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తొలుత గణపతి పూజ, పుణ్యాహవచనం , నవగ్రహ పూజ, వాస్తు పూజా కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. రామరాజు చంద్రశేఖర రావు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో చేపట్టనున్న ఆలయ నిర్మాణంలో తన వంతు సహాయం సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ ప్రజలు తమ ఊరికి అమ్మవారి ఆలయం నిర్మాణం జరగాలని చిరకాలంగా కోరుకుంటున్నారని, నేటికి వారి కల సాకారం అయ్యిందన్నారు. నేడు గ్రామ పెద్దల సమక్షంలో నూతన ఆలయ నిర్మాణంలో పాలు పంచుకోవడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందం కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.త